# నేడు సీఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభం

## సినీహీరో రామ్ రాక
### విలేకరుల సమావేశంలో ఫణి, వెంకట్రావ్ వెల్లడి





ఖమ్మం ప్రభాతవార్త
సెప్టెంబర్ 6

వస్త్ర ప్రపంచానికి షాపింగ్‌మాల్‌ల దిగ్గజం సీఎంఆర్ వస్త్ర, జ్యూలరీ షాపింగ్‌మాల్ నేడు ప్రారంభం కానుందని సీఎంఆర్ షాపింగ్‌మాల్ మార్కెటింగ్, అడ్వ టైజింగ్ మేనేజర్లు కె.ఫ ణి, డి.వెంకట్రావ్‌లు

2లో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 07, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు






2 లో..

# దగాకోర్ భూసేకరణ

**నిరుపేదల కడుపులు కొట్టిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్**

**భూములు లాక్కున్నారు.. పరిహారం ఎగ్గొట్టారు..**

**ఎక్స్‌గ్రేషియా పొందినవారితో అధికారుల లాలూచీ ?**

**కమీషన్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు**

**హైకోర్టులో నలుగుతున్న వ్యాజ్యాలు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

కెసిఆర్ సర్కార్ ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకుని రూపొందించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు చెందిన భూసేకరణ ప్రక్రియ అభాసుపాలైంది. ఇరిగేషన్-రెవెన్యూ విభాగాల మధ్యన సమన్వయ లోపంతో ఏర్పడ్డ అస్తవ్యస్త వ్యవస్థ కొందరు నిరుపేద గిరిజన రైతు కుటుంబాల ఉసురుపోసుకున్నది. వాళ్ళ సగటు జీవితాన్ని సర్వనాశనం



2 లో..

## నకిలీ పామాయిల్ మొక్కలతో..
# కోట్లల్లో వ్యాపారం

**పామాయిల్ మొక్కలను వదలని అక్రమార్కులు**

**అనుమతులు లేకుండానే ప్రైవేట్ పామాయిల్ నర్సరీలు**

**విలేకరులపై కేసులు పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వైనం**

**నామ మాత్రంగా అధికారుల దాడులు**

**గత కొన్నాళ్ళుగా గుట్టుచప్పుడు కాకుండా దందా**

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

నకిలీ వ్యాపారం చేయాలనే ఆలోచన ఉండాలేగానీ భూమిలో పెరిగే మొక్కలనైనా, తల్లికడుపులో పెరిగే శిశువులనైనా మార్కెట్లో విక్రయించడానికి దళారులు సిద్ధమవుతున్నారని చెప్పడానికి కొత్తకుంభకోణం వెలుగులోకి వచ్చింది. దాదాపుగా మండలంలో




# నేడు సీఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

వెల్లడించారు. మంగళవారం ఎస్ పార్క్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి హంగులతో 19వ షాపింగ్‌మాల్‌ను ఖమ్మంలో నెలకొల్పామని, అన్ని వర్గాలకు నాణ్యమైన, నమ్మకమైన వస్త్రాలను, పలు వెరైటీల బంగారు ఆభరణాలు ఈ షాపింగ్‌మాల్‌లో సరసమైన ధరలకు లభించనున్నాయని తెలిపారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభానికి సినీ యువ హీరో రామ్ పోతినేని విచ్చేస్తున్నారని వీరితో పాటు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పలువురు నగర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కాబోతున్నట్లు తెలిపారు. అత్యంత హంగులతో ఆకర్షణీయమైన భవనాన్ని నిర్మించుకొని నేడు ప్రారంభోత్సవ వేడుకను నిర్వహిస్తున్నామని వివరించారు. సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో పిల్లలకు, మహిళలకు, పురుషులకు అన్ని వర్గాల వారికి కావాల్సిన వస్త్రాలు ఈ షాపింగ్‌మాల్‌లో లభిస్తాయని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖమ్మంలోని వైరారోడ్డు సర్దార్ పటేల్ స్టేడియం ఎదురుగా సీఎంఆర్ షాపింగ్‌మాల్ నెలకొల్పామని, ఇప్పటి వరకు ఎక్కడ, ఎప్పుడు చూడనటువంటి రీతిలో అత్యాధునిక టెక్నాలజీతో 5వేల మంది సిబ్బంది పనిచేసే ఈ షాపింగ్‌మాల్ జిల్లా ప్రజలకే కాకుండా చుట్టుప్రక్కల జిల్లాలకు చెందిన వినియోగదారులు కూడా తరలివచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన వస్త్రాలకు, నమ్మకమైన షాపింగ్‌మాల్ సీఎంఆర్ షాపింగ్‌మాల్ అని పేర్కొన్నారు. ఉదయం 10.30గం॥లకు ఈ షాపింగ్ మాల్‌ను హీరో రామ్, ఇతర అతిథుల చేతులమీదుగా ప్రారంభం కాబోతుందని వివరించారు. ఓపినింగ్ సందర్భంగా అనేక ఆఫర్లను తీసుకొచ్చామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దగాకోర్ భూసేకరణ

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసింది. అవార్డు ద్వారా భూసేకరణ పూర్తిచేసి..,ఆయా రైతుల భూహక్కులను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించేశారుగానీ..,ఏళ్ళు గడుస్తున్నా సదరు పేదలకు నేటిదాకా పరిహారం చెల్లించకుండా అటు ఇరిగేషన్ ఇటు రెవెన్యూలు దగాకు పాల్పడటం నిజంగా అనాగరికం. భూములు తీసేసుకుని డబ్బులు చెల్లించకపోవడం ఒక దారుణమైతే..,ఎక్ స్గ్రేషియా చెల్లించిన అనేక రైతుల భూములు తీసుకోకుండా..,లిఫ్ట్ఇరిగేషన్ కాలువలను మరోవైపు మళ్ళించి..,అక్రమాలకు పాల్పడటం కూడా ఇక్కడ గమనార్హం. ఈ విషయంలో కొందరు అధికారులు పెద్దమొత్తంలో కమీషన్లు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట పరిసరాల్లో జరిగిన, జరుగుతున్న వ్యవహారం. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అసమర్ధతకు తార్కాణం. ఇది చాలా ప్రధాన అంశం.ౕహములు లాక్కున్నారు ఎక్స్‌గ్రేషియా ఎగ్గొట్టారు :పభుత్వం ఎంతో గొప్పగా భావిస్తున్న ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ల్యాండ్ ఏక్విజేషన్ వ్యవహారం మొత్తం అక్రమాలకు ఆలవాలమైంది. ఇందుకు తిరుమలకుంట గిరిజన రైతు తెల్లం. లక్ష్మయ్య ఉదంతం ఓ మచ్చుతునక. సర్వే నెంబర్:512/ఆ/4 లో లక్ష్మయ్య నుంచి 1.10 ఎకరాలను ఈ అవసరాలకోసం సేకరించారు. ఆర్‌సి నెంబర్:ఎ5/423/2019 తేది: 17.08.2019 అలానే ఆర్‌సినెంబర్: బి/722/2019 తేది: 09.09.2019 అండర్‌సెక్షన్ : 11(1) ఆర్ఎఫ్‌సిటిఎల్ఆర్ఎ–2013 (జిల్లాకలెక్టర్ గెజిట్ నెంబర్: బి3/53/2019 తేది:21.09.2019 ల ద్వారా ఈ సమగ్ర అవార్డు ప్రక్రియని అధికారికంగా పూర్తిచేసిన తరువాతనే లక్ష్మయ్య కి చెందిన 1.10 ఎకరాలను రెవెన్యూ రికార్డులనుంచి తొలగించారు. అంటే అతనికి పరిహారం ఇవ్వాలనేకదా. కానీ అదేమీ లేదు. తనకి అసలు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గరిష్ఠంగా ఇతనికి రూ.10లక్షలకు పైగానే రావాలి. ఇదేం అన్యాయమని ఆ పేదరైతు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా సమాధానం చెప్పే దిక్కేలేదు. పైగా కనీస మర్యాదకూడా ఇవ్వకుండా పట్టించుకోలేదు. గత్యంతరం లేక డబ్ల్యుపి నెంబర్:12750/2021, మరో డబ్ల్యుపి నెంబర్: 26746/2022 ల ద్వారా గౌరవనీయ తెలంగాణా హైకోర్టుని ఆశ్రయించి, తనకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరడం జరిగింది. దరిమిలా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఎ) సీతారామ లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్ట్ పాల్వంచ వారు న్యాయస్థానం ముందు తమ వాంగ్మూలం సమర్పించారు. టోకెన్ నెంబర్: 2250453990 ద్వారా 21.03.2022 తేదీన ఈ తిరుమలకుంట గ్రామంలో జరిపిన మొత్తం 11.34 ఎకరాల భూసేకరణకు గాను రూ.95లక్షల 55వేల 420 లను ఒకే బిల్లుగా తయారు చేశామని, ఈ లక్ష్మయ్య డబ్బు కూడా ఇందులోనే ఉన్నదని దర్గాజా న్యాయస్థానానికి విన్నవించారు. డబ్బు చెల్లించకుండా పిటిషనర్ ( తెల్లం.లక్ష్మయ్య) నుంచి సేకరించిన భూమిలో ఇరిగేషన్ కాలువ పనులు మాత్రం చేయమని మరో సన్నాయి నొక్కులు నొక్కారు. సరే..,డబ్బు ఇవ్వకుండా పనులు చేయరు ఒప్పుకుందా. మరి ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా అతనికి చెందిన ఈ 1.10 ఎకరాలను రెవెన్యూ రికార్డులనుంచి ఎందుకు తొలగించారు ? దీనివల్ల అతనికి రైతుబంధు రావట్లేదు. ఆమేరకు నష్టం జరిగిందా లేదా ? పరిహారం చెల్లించేదాకా మరి ఈ రికార్డు హక్కులను పునరుద్ధరిస్తారా ? వీటికి మాత్రం సమాధానం లేదు. సోమవారం బాధితుడు జిల్లాకలెక్టర్‌ని కలిసి తన గోడు చెప్పుకుంటే..,ఎస్‌డిసిని కలవమని పాల్వంచకు పంపారు. ఇక్కడా సరయిన సమాధానం దొరకలేదు. ఎక్స్‌గ్రేషియా చెల్లించే కళలేవీ కనిపించలేదు. ఇదే గ్రామానికి చెందిన కొర్రాజులు కూడా హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశారు. ఇదీ పెండింగ్‌లోనే ఉన్నది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే దీనికోసం కేటాయించిన డబ్బుని మరో అవసరానికి వాడేసుకున్నారని తెలుస్తున్నది. ఒకరకంగా ఇదంతా దివాళాకోర్ వ్యవహారమన్నమాట.

**అన్నీ అక్రమాలే :**

తిరుమలకుంట గ్రామ భూసేకరణ అంతా అస్తవ్యస్తం. అన్నీ అక్రమాలే. ఉదాహరణకు జుజ్జూరు దుర్గారావు అనే రైతుకు సర్వే నెంబర్: 450 లో 1.16 ఎకరాలకు పరిహారం చెల్లించి..,అతనికి ఈ నెంబర్‌లో ఉన్న మొత్తం 2.03 ఎకరాల్లో కాలువలు తవ్వేశారు. ఇదేమిటని మొత్తుకున్నా సమాధానం చెప్పే దిక్కేలేదు. జిల్లా కలెక్టర్‌కి కూడా విజ్ఞప్తి చేశారు. ఫలితం శూన్యం దీంతోపాటు ఇదే గ్రామంలో కనీసం 15 ఎకరాల భూసేకరణ అభాసుపాలైనట్లు బహిర ంగ ఆరోపణలున్నాయి. వీటికి డబ్బు చెల్లించారు గానీ..,ఆయా భూములగుండా సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు వెళ్ళకుండా దారిమళ్ళించి..,కొందరు అధికారులు కమీషన్లు దండుకున్నారని కూడా ఆధారాల్లేని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సిబిసిఐడి స్థాయి అధికారులతో విచారణ జరిపిస్తే దొంగతనాలెన్నో ఇక్కడ బయటపడతాయంటున్నారు. ఇప్పటికైనా కనీసం ఉన్నతాధికారులైనా స్పందించి ఈ అసమానతలను తొలగించాలని పేద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సత్యనారాయణపురం పీహెచ్‌సీని సందర్శించనున్న కేంద్ర వైద్య బృందం

**చర్ల, ప్రభాతవార్త :**

ఈనెల 8,9 తేదీలలో కేంద్ర వైద్యబృందం (నేషనల్ క్వాలిటీ ఎషురెన్స్ స్టాండెట్స్) వారు సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిని డా.మౌనిక మంగళవారం తెలిపారు. ఈ బృందం ఆసుపత్రిని సందర్శించి జాతీయ ప్రమాణాలు గుర్తింపు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. జాతీయ ప్రమాణాలకు దగ్గటూ సత్యనారాయణపురం వైద్యశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, అందులో భాగంగా రోగుల కోసం షెడ్డు నిర్మాణం, త్రాగునీటి వసతి (ప్యూరిఫైడ్ వాటర్), కాన్పుల గది, రక్తపరీక్షల గది ఆధునీకరణ చేయడంతో పాటు గ్రామస్థాయిలో జాతీయ ఆరోగ్య పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయ్యే విధంగా ప్రోత్సహించడం, దీర్ఘకాలిక రోగాలకు చికిత్సలు చేయడం అసంక్రమిత వ్యాధులను గుర్తించి చికిత్స అందజేయుట, జీవ మరియు వైద్య సంబంధమైన వ్యర్ధాలు సక్రమమైన పద్దతిలో పనిచేయుట మొదలగు అంశాలను ఈ బృందం పరిగణలోకి తీసుకుంటారని అన్నారు. హస్పిటల్‌కు జాతీయ ప్రమాణాలకు ఎంపికైతే వైద్యశాల మరిన్ని నిధులు మంజూరు అవుతాయని, దీని కారణంగా వైద్యశాల మరింత అభివృద్ధిలో వస్తుందని అన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

విద్యార్ధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య విద్యార్ధులకు తెలిపారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయ కేంద్రాన్ని మంగళవారం సందర్శించి విద్యార్ధులతో మాట్లాడారు. విద్యార్ధులకు అందుతున్న వసతులు, విద్యపై ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 266 మంది విద్యార్థులకు 264 మంది హాజరు అవ్వడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులందరికి యూనిఫాం, టెస్టు పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క ప్రగతిని, రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ .. విద్యార్థులు విద్యపైనే దృష్టి పెట్టి ఉన్న చదువులను చదివి జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్జీ ఏ.జే.ప్రభాకర్, స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అన్నదానం

**చర్ల, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని సాలిబజార్ సెంటర్‌లో శ్రీవిజయగణపతి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నేడు భారీ అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బొజ్జ ప్రణయ్, శేశెట్టి రాజా, బండారు భరణికుమార్, దొంతు నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# నకిలీ పామాయిల్ మొక్కలతో కోట్లలో వ్యాపారం

**(మొదటి పేజీ తరువాయి..)**

కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగి, రైతులనుండి అక్రమారన్జన చేశారని రైతులు గొల్లుమంటున్నారు. నకిలీకి కాదేదీ అనర్హం.అది చేసేవాడిది తప్పు అనడం కన్నా మోసపోయేవాడిదే అవివేకం అనడంలో అతిశయోక్తి లేదనిపిస్తుంది. క్రొత్తగా నాసిరకం పామాయిల్ మొక్కల నర్సరీలను పెంచుతూ కోట్లకు పడగలెత్తుతున్న ఘటనలు దమ్మపేట మండలంలో ఆలస్యంగా వెలుగుచూసాయి. నిన్న లింగాలపల్లి పంచాయితీలో, నేడు ముష్టిబండ పంచాయితీలో ఈ బాగోతం బట్టబయలైంది.ముష్టిబండ నుండి వడ్లగూడెం వెళ్ళే దారిలో ఓ పామాయిల్ తోటలో అక్రమంగా పెంచుతున్న నకిలీ పామాయిల్ మొక్కలు దాదాపుగా 800 మొక్కలను అధికారులు మంగళవారం ద్వంసం చేశారు.

**ఆంక్షలు ఎన్నో :**

పామాయిల్ మొక్కలు కావాలంటే వాస్తవమైన రైతులకు ఆంక్షలు ఎన్నో ఉంటాయి. రైతు సాగుచేస్తున్న వ్యవసాయ భూముల పట్టాపాస్‌బుక్, ఖాతా నంబర్, ఆదార్ కార్డు, బ్యాంక్ ఖాతా నంబర్, వంటి ఎన్నో రకాల ఆధారాలు కావాల్సి ఉంటుంది. పైగా ప్రభుత్వ నర్సరీ అధికారులు రైతుల భూమి వద్దకు వచ్చి పరిశీలిస్తారు..పామాయిల్ మొక్కలు నాటేందుకు గోతులు సక్రమంగా తీసి ఉంచారా..?లేదా..? అనే విషయాలను సేకరించుకొని అప్పుడు గానీ సంబందిత రైతుకు మొక్కలు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ చూపుతారు. అప్పటినుండి రైతులు ఎదురు చూసి చూసీ ఎన్ని సంవత్సరాల గడువు పడుతుందో తెలియని పరిస్తితి ఉంటుంది. తీరా మొక్కలు మంజూరు ఐన తర్వాత సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 150 నుండి, 170 రూ.ల వరకు ప్రభుత్వ నర్సరీలకు రైతులు చెల్లించాల్సి ఉంటుందని సమాచారం. అవి కూడా ఒక ఎకరానికి 57 మొక్కలు మాత్రమే లెక్క ప్రకారం అందిస్తారు. నేరుగా ప్రభుత్వ నర్సరీలనుండి తీసుకు వెళ్ళిన మొక్కలకే దిగుబడి వస్తుందో ..? రాదో ...? తెలియని అమోమయ పరిస్థితి రైతులది. వాటిలో కొన్ని వాస్తవానికి ఎదుగుదల ఉండవు. ఇలా రైతులు నష్టపోతుంటారు.

**అనుమతులు లేకుండానే ప్రైవేట్ పామాయిల్ నర్సరీలు**

పామాయిల్ పంటకు ఉన్న డిమాండ్ వలన అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో నకిలీ పామాయిల్ మొక్కల పెంపకాన్ని ఎంచుకున్నారు. మలేషియా దేశం నుండి వచ్చే పామాయిల్ మొక్క గింజలకు మంచి గిరాకీ ఉందని తెలుసుకొని వాటి పేరు చెప్పి ఇక్కడ పామాయిల్ మొక్కల గింజలనుండి మొక్కలను పెంచుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఈ విషయం ప్రక్క మండలంలోని ఓ రైతు పామాయిల్ మొక్కలు కొని నష్టపోతేగానీ వెలుగులోకి రాలేదు. సహజంగా ఈ ప్రాంతంలో ఉన్న పామాయిల్ చెట్లక్రింద బాగా పండిన ఫ్రూట్ రాలి పడుతుంది. చుట్టూ తేమ ఉండటంతో అవి మొక్కగా మొలకెత్తుతాయి. వీటినే సేకరించి నర్సరీలకు వాడే నల్లని బ్యాగుల్లో మట్టి, ఎరువులు వేసి నర్సరీగా పెంచుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా పామాయిల్ తోటల్లో, నిమ్మతోటల్లో ఈ నర్సరీలను పెంచుతూ ,కొంతమంది ఏజెంట్లను తయారు చేసుకుంటారు. ఒక్కో మొక్క షుమారుగా 500 నుండి 600 వరకు ధర పలకడంతో అక్రమార్కులు కోట్లకు పడగలెత్తేస్తున్నారు.

**విలేకరులపై కేసులు పెడతామంటూ బెదిరింపులు**

నకిలీ మొక్కలను ప్రైవేట్ వ్యక్తులు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని, తమగోడును వెలిబుచ్చుకోవడానికి విలేకరులను ఆశ్రయించగా, సంఘటన ప్రదేశానికి వెళ్ళిన కొందరు విలేకరులను సైతం అక్రమార్కులు బెదిరించారని, “ అనుమతులు లేకుండా తన పామాయిల్ తోటలోకి ఎందుకు వచ్చారని..? మోటార్లు దొంగిలించారని కేసులు పెట్టి బజారుకీడుస్తా ” నంటూ అక్రమార్కులు బిపి పెంచుకొని కేకలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికారులకు రైతులు కొందరు సమచారం ఇవ్వగా సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. దాదాపుగా గంట సేపు చర్చలు చేసిన అనంతరం అవి అనుమతులు లేని నర్సరీలుగా ఉధ్యానవన అధికారి సందీప్‌కుమార్ విలేకరులకు తెలిపారు. వాటిని రెవిన్యూ, ఆయిల్‌ఫెడ్ అధికారుల సమక్షంలో ద్వంసం చేసినట్లు తెలిపారు.

**చట్టపరమైన చర్యలు ఉండవా...?**

అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారినుండి రికవరి చేసి , లేదా తిరిగి నష్టపరిహారం చెల్లిస్తేనే సమస్యకు పరిష్కారం అవుతుందా...? వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోరా....? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ద్వారా అమ్మవలసిన పామాయిల్ మొక్కలను , ఓ ప్రైవేట్ వ్యక్తి అనుమతులు లేకుండా మొక్కలను పెంచుతూ, పైగా తమ స్వంతానికే నంటూ భుకాయిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యక్తి పై చట్టరీత్యా చర్యలుండవా...? అని రైతులు ఆవేధనతో ప్రశ్నిస్తున్నారు. అన్యాయంగా మోసానికి గురువుతున్న వరకూ మోసగించే వారుంటారని అనడంలో పెద్దగా మర్పులేదేమోనని రైతులు వెనుతిరిగారు.

# ఉనికి కోసమే మావోయిస్టుల తాపత్రయం

### -అమాయక ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చడం హేయమైన చర్య -ఓఎస్‌డీ సాయిమనోహర్

<u>చర్ల, ప్రభాతవార్త :</u>
తెలంగాణలో ఉనికి కోసమే నిషేధిత మావోయిస్టు పార్టీ తాపత్రయం పడుతూ అమాయక ఆదివాసీలను ఇన్‌ఫార్మర్‌ల నెపంతో హతమార్చుతున్నారని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు వీరు అడ్డంగిక మారారని కొత్తగూడెం ఓఎస్‌డీ సాయిమనోహర్ అన్నారు. మంగళవారం ఆయన పత్రికలకు లేఖ విడుదల చేశారు. సరిహద్దు ప్రాంతాలలోని ఆదివాసీల నిరక్షరాస్యత, పేదరికం, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని భయబ్రాంతులకు గురి చేస్తూ ఇన్‌ఫార్మర్‌ల నెపంతో హతమార్చడం హేయమైన చర్య అని అన్నారు. ఈ ప్రాంతంలో



ఉనికి కోల్పోయిన మావోలు కేవలం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికే పరిమితమై సరిహద్దు ప్రాంతాలలో చేపడుతున్న అభివృద్ధి పనులకు అడుగడుగునా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాల వలన ప్రజల్లో రుణాత్మక మార్పు వచ్చి నిషేధిత మావోయిస్టులు పూర్తిగా ఆదరణ కోల్పోతున్నారని తెలిపారు. చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామానికి చెందిన ఇర్ప రాముడు అనే అమాయక ఆదివాసీ ఉపసర్పంచ్‌ని పోలీసు ఇన్‌ఫార్మర్ అనే ముద్ర వేసి హత్యచేయడం దారుణమన్నారు. ఆజాద్ మావోయిస్టు పార్టీలో సైతం విశ్వాసం కోల్పోయినందునే తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పదవిని ఆశించి విఫలమయ్యారని ఆరోపించారు. ఇర్పా రాముడు హత్యతో ఆదివాసీలు కోపంగా ఉన్నారని సమయం వచ్చిన క్రమంలో శిక్ష తప్పదని అన్నారు. ఆదివాసీ సంఘాలకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులు మావోయిస్టులు చేసే సంఘ విద్రోహ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.

## భద్రాచలం ముంపుకు గురికాకుండా గోదావరి కరకట్ట ఎత్తుపెంచి పొడిగించాలి

### -ఐదు పంచాయతీలనున తెలంగాలో కలపాలని శాసనసభలో తీర్మాణం చేయాలి
### -రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రం ప్రభుత్వంతో సంప్రదింపులకు అఖిలపక్షంను తీసుకెళ్ళాలి
### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>
మంగళవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభ మండలిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి భద్రాచలం నియోజకవర్గం గోదావరి వరద ముంపు ప్రాంత సమస్యలపై మాట్లాడారు. ప్రధానంగా గోదావరి కలకత్తా ఎత్తు ఇరువైపులా పెంచాలని, పొడిగించాలని 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద సంప్రదింపులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని తీసుకువెళ్ళాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు, పినపాక నియోజకవర్గంలో పినపాక, అశ్వాపురం, మణుగూరు, బూర్గంపహాడ్ మండలాల పరిధిలో ముంపుకు గురైన అన్ని ప్రాంతాలలో కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ముంపుకు గురైన గ్రామాలు, గృహాలను సర్వే చేసిన ప్రభుత్వం రూ.10వేల నష్టపరిహారం ప్రకటించిందని, ఇంకా 25 శాతం మందికి పూర్తిగా ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని, పూర్తిగా నష్టపోయిన గృహాలు, భూములు, ఆస్తుల నష్టాన్ని నిర్ధేష్టంగా అంచనా వేసి తగు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.



భద్రాచలం పట్టణంలో ఉన్న అన్ని కాలనీలకు సుమారు 25వేల గృహాలు అవసరం ఉంటాయని, ఇటీవల ప్రభుత్వం అందరికి ఇల్లు నిర్మిస్తామని ప్రకటించిందని, ఒక్క భద్రాచలంలోనే 3వేల గృహాలు అవసరమని, కానీ భద్రాచలం పట్టణంలో ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు లేవని, ఎక్కడ నిర్మిస్తారో ముంపుకు గురైన ప్రజలతో చర్చించి నిర్ణయించాలని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రభుత్వం ప్రకటించిందని, దీనిని వెంటనే పనులు ప్రారంభించాలని, భద్రాచలం ముంపుకు గురికాకుండా ఉండడానికిప్రధాన సమస్య కరకట్టను అభివృద్ధి పరచడం, ఇరువైపులా చెట్లు పెరగకుండా మెయింటెనెన్స్ చేయడం, ప్రస్తుతం కరకట్టకు ఉన్న స్లూయిస్‌ని నివారించడం కోసం అధునాతన మోటర్లను అమర్చి పట్టణంలోని వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత ఉన్న కరకట్టను ఎత్తుపెంచడంతో పాటు పొడిగించాలని, ఇటు దుమ్ముగూడెం నుండి అటు భద్రాచలం చివర్లో ఉన్న నెల్లిపాక వరకు ఈ కరకట్టను పెంచాలని, అలాగే ఇవతల వైపున బూర్గంపహాడ్ నుండి సీతమ్మ బ్యారేజ్ అమ్మగారిపల్లి వరకు నిర్మించాలని డిమాండ్ చేశారు. కరకట్ట పొడిగింపుకు ఆటంకంగా ఉన్న ఐదు గ్రామపంచాయతీలు పురుషోత్తపట్నం, గుండాల, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, ఎటపాక పంచాయతీలలు భద్రాచలంలో కలపాలని, ఇవి ప్రస్తుతం ఆంధ్రాలో ఉన్నాయని, పురుషోత్తపట్నంలో భద్రాచలం రాముడి భూములు కూడా ఉన్నాయని, ఈ గ్రామపంచాయతీలు పోలవరం నష్టపరిహారం పరిధిలోకి రావని, అవి మనకు వస్తే కాలనీలకు భూ సమస్య, కరకట్ట నిర్మాణంకు ఉన్న ఆటంకాలు తొలుగుతాయని, ఈ విషయమై శాసనసభలో తీర్మాణం తక్షణమే చేయాలని, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులకు అఖిలపక్షంను తీసుకెళ్ళాలి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేయాలని డిమాండ్ చేశారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
ఇల్లెంద డీఎస్‌పి గన్‌మెన్‌గా పనిచేసిన కానిస్టేబుల్ కల్తి వీరభద్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. ఆయన కుటుబానికి ఆయన తోటి కానిస్టేబుళ్లు చేయూతనిచ్చారు. 2000 సంవత్సం బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు రూ.2.50 లక్షల సేకరించి వీరభద్రం భార్య పద్మకు నగదును మంగళవారం ఇల్లెందు సీఐ బానోత్ రాజు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు అజయ్, బాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు

<u>బూర్గంపహాడ్ ప్రభాతవార్త :</u>
జర్నలిస్ట్ డే సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా తహసిల్దార్ భగవాన్ రెడ్డి హాజరయ్యారు. జర్నలిస్టులతో కలిసి అయిన కేక్ కట్ చేసి స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాం రెడ్డి, మారుడి చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి గొడపర్తి రాంబాబు, గౌరవ అధ్యక్షులు గుద్దేటి ప్రవీణ్, ప్రెస్ క్లబ్ శాశ్వత గౌరవ అధ్యక్షులు మోహన్‌రావు, గౌరవ సలహాదారు కొండారెడ్డి, మురళి, సభ్యులు చారి, మల్లారెడ్డి, రమేష్, గాంధీ, రామకృష్ణ, అన్వేష్, మహేష్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, జోష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో కౌన్సిలర్ రాణి మృతి

<u>మధిర, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :</u>



మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ ముత్తవరపు రాణి (35) గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. చిన్న వయస్సులో ప్రజాప్రతినిధిగా ప్రజల కోసం సేవలందించేందుకు ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ఈమె నాటి నుండి నేటి వరకు తన వారు పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యత యుతంగా కృషి చేశారు. అందరితో కలుపుగోలుగా ఉండే మానవత్వం కలిగిన ముత్తవరపు రాణి ఆకస్మికంగా ఆమె మృతి కుటుంబంతో పాటు తెరాస పార్టీ శ్రేణుల్లో విషాదాన్ని నింపింది. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆమె పార్ధివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయనతో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, జయాకర్ తెరాస ముఖ్య నాయకులు, బొమ్మెర రామ్మూర్తి, డా॥ కెవిఆర్ రాంబాబు, మల్లాది వాసు, మొండితోక సుధాకర్, నాగరాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత,వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాద్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం, ఆ పార్టీ నాయకులు మల్లాది హన్మంతరావు, సీపీఎం పార్టీ కౌన్సిలర్ కట్ట గాంధీతో పాటు పట్టణ ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పలువురు పార్ధివ దేహానికి నివాళులర్పించి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు. మృతురాలు ముత్తవరపు రాణి భర్త ముత్తవరపు ప్యారి తెరాస పార్టీ ముఖ్య నాయకుడిగా ఉన్నారు. మంగళవారం సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో జడ్పీ చైర్మన్ లింగాలతో పాటు కౌన్సిలర్‌లు, సర్పంచులు, ఇతర ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శి పై కేసు నమోదు

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:</u>
నేలకొండపలి ్ల మేజర్ గ్రామ పంచాయతీలో ఇళ్ళపన్నులకు సంభందించిన దాదాపు రూ.31 లక్షలు నిధుల కైంకర్యానికి పాల్పడ్డ అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్ నరేష్ పై మంగళవారం కేసు నమోదైంది. ఈ నిధుల కైంకర్యం విషయమై ఎంపిడివో కే.జమలారెడ్డి సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసారు. నేలకొండపలి ్ల పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఇల్లెందు ఏరియాను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ అధికారి



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
సింగరేణి చీఫ్ సెక్యూరిటీ అధికారి సీహెచ్ శశిధర్‌రాజు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బుడ్డి హనుమంతరావులు మంగళవారం ఇల్లెందు ఏరియాను సందర్శించారు. జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు శాలువాతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారి ఇల్లెందు ఏరియాకు వచ్చారు. ప్రతి సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సంస్థలో ఎక్కడైతే ఎక్కువ దొంగతనాలు జరుగుతాయో ఆ ప్రాంపతంలో సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ సంస్థను కాపాడవలసిన బాధ్యత సెక్యూరిటీ సిబ్బందికి ఉందన్నారు. సింగరేణి సెక్యూరిటీ గార్డ్స్, ప్రవేటు సెక్యూరిటీ గార్డ్స్‌లైనా సరే సంబంధిత ప్రదేశాలలో నియమించి సింగరేణి ఆస్తులు కాపాడాలని, అంతేకాకుండా కోల్ ట్రాన్స్‌పోర్టులో చెక్‌పోస్టుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహన ట్రాకింగ్ సిస్టం, భూం బ్యారియర్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జేకే ఓసీ పీవో బండి సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్, అకౌంట్స్ బి.వెంకటరామచంద్ర, పర్యావరణాధికారి ధనుంజయరెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి వి.అంజిరెడ్డి, నాణ్యాతాధికారి మహమ్మద్ యుసూబ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మువా జన్మదిన వేడుకలు

**కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** పండితాపురం గ్రామంలో పీఎస్‌ఆర్ యూత్ ఆధ్వర్యంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌ఆర్ యూత్ జిల్లా నాయకులు మేకపోతుల మహేష్‌గౌడ్, శేఖర్ యాదవ్, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్స్ పాల్గొన్నారు.




## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈవో

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :




మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని కేజీబీవీ పాఠశాలను డీఈవో సోమశేఖర శర్మ మంగళవారం సందర్శించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులను, విద్యా ప్రగతిని, భోజన వసతిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందరికీ అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

సారపాక ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా మండలంలోని సారపాక ఐటీసీ ఆవరణంలోని ఆడిటోరియంలో ఘనంగా గురుపూజోస్సవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిసి మాజీ డిఎంసి మెంబర్ ఏవీ.రావు, ఐటీసీ యూనిట్ సిద్ధార్థ మహంతి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గురువును గుర్తుచేసుకొని ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలు శ్రీదేవి జడ్పీహెచ్ఎస్ సారపాక, రఘురాం ప్రసాద్ జడ్పీహెచ్ఎస్ ఎంపీబజర్, చంద్రమోహన్ సత్యనారాయణ స్కూల్, పి.రాజేశ్వరి జడ్పీహెచ్ఎస్ నాగినేని ప్రోలు, టీ.వనజ జడ్పీహెచ్ఎస్ బూర్గంపహాడ్, జ్యోతి జిపిఎల్ స్కూల్, గీతాకుమారి బిపిఎల్ స్కూల్. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సూర్యభాస్కరరావు, విజయ్‌కుమార్, బసప రమేష్, హరినారాయణ, చంగల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌ల ఐడీ కార్డులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 1552 వివిద రకాల ఆసరా పెన్షన్‌లను స్థానిక ప్రజాప్రతినిధుల చేతులమీదుగా వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పెద్దతర్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 56 మంది నూతనంగా మంజూరు అయిన పెన్షన్ లబ్ధిదారులకు సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు చేతులమీదుగా ఐడీ కార్డుల పంపిణీ జరిగింది. అలాగే పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ తునికి సీత చేతులమీదుగా 72 మంది లబ్ధిదారులకు ఐడీకార్డుల పంపిణీ జరిగింది. గంగోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ దన్నిన అప్పారావు, కార్యదర్శి కృష్ణవేణి చేతుమీదుగా ఐడీకార్డులు పంపిణీ జరిగింది.

## వాయిస్ ఫర్ గర్ల్స్ నాలుగో విడత అవగాహన కార్యక్రమం విజయవంతం

భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదువు కొంటున్న విద్యార్థినిలు వారి యొక్క హక్కులు తెలుసుకొని అర్ధం చేసుకునే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు వారిని సొంత బిడ్డల్లాగా చూసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మంగళవారం నాడు భద్రాచలంలోని వైటిసిలో ఏర్పాటు చేసిన వాయిస్ ఫర్ గర్ల్స్ నాలుగో విడత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 600 మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారని, వారి యొక్క హక్కులు తెలుసుకొనే విధంగా సంబంధిత రిసోర్స్ పర్సన్‌లు, టీచర్లకు అవగాహన కల్పించి ఆడపిల్లలకు ధైర్యం చెప్పే విధంగా వారిని సన్నద్ధం చేయాలని, ముఖ్యంగా మన పాఠశాలల్లో టీచర్లకు తప్పులు జరగకూడదని, దృక్పథం వారి మనసులో రావాలని, దాని వలన పాఠశాలాలు మొత్తం ఎటువంటి తప్పులు జరగకుండా నడుస్తాయని ఆయన అన్నారు. గతంలో వాయిస్ ఫర్ గర్ల్స్ శిక్షణ డివిజన్ స్థాయిలో నిర్వహించామని, చాలా వరకు ఉత్తమ ఫలితాలు వచ్చాయని, ప్రస్తుతం ఇక్కడ నడుస్తున్న మూడు రోజుల శిక్షణలో 75 మంది శిక్షకులు పాల్గొంటున్నారని, అయితే ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జీసిడిఓ ముఖ్యంగా ఆడపిల్లలకు వారి యొక్క హక్కుల గురించి తెలియజేయాలని, అలాగే పిల్లల యొక్క తల్లిదండ్రులు చదువుకొని ఉండకపోవడం వలన ఇటువంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, అందుకు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు వారి యొక్క సొంత సమస్యలు వారి ద్వారా తెలుసుకొని వారికి అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు కూడా తప్పనిసరిగా పిల్లల హక్కుల గురించి ఏ విధంగా నడుచుకోవాలో వారికి కూడా శిక్షణ ఇప్పిస్తామని ఆయన అన్నారు. అనంతరం త్వరలో జరగబోయే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్‌కి సంబంధించిన స్పోర్ట్స్ మెటీరియల్ పరిశీలించారు. ఈ కార్యక్రమలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రామాదేవి, క్రీడల అధికారి వీరు నాయక్, ఏసీఏంఓ నరసింహారావు, జిసిడిఓ అలివేలు మంగతాయారు, వాయిస్ ఫర్ గర్ల్స్ ఆపరేషన్ మేనేజర్ విశ్వవాణి, ప్రాజెక్ట్ ఆఫీసర్ భాగ్యశ్రీ, దేవిఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలి

**-జతిన్‌దాస్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం**

**-చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ**

చర్ల, ప్రభాతవార్త :

పోలీసుల కేసుల కారణంగా జైలులో మగ్గుతున్న రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలని, ఈ నెల 13 నుండి 19 వరకు జరగనున్న జతీన్‌దాస్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేశారు. భగత్‌సింగ్ నాయకత్వంలో ఖైదీల హక్కుల కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా కామ్రేడ్ జతీన్‌దాస్ పోరాడారని అన్నారు. దోపిడి ప్రభుత్వాలు ప్రశ్నించే ప్రతి గొంతుకను నులిమేస్తూ ఉప, రాజద్రోహం కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. సమాధాన్ పేరుతో గ్రామాలను జల్లెడ పడుతూ అమాయక ప్రజలపై నక్సల్స్ ముద్ర వేసి అరెస్టు చేసి జైలులో బందిస్తున్నారని అన్నారు. జైలులో అత్యధికంగా దళితులు, ఆదివాసీలు స్థోమత లేని పేద ప్రజలే ఎక్కువగా ఉన్నారని అన్నారు. జైలు అధికారులు చేసే అవినీతి అత్యాచారాలకు ఎలాంటి అడ్డుకట్ట అదుపు లేదని, నిబంధనలను అతిక్రమిస్తున్నారని, ఖైదీల హక్కుల కోసం అడిగితే చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం లోని 1920 -21 ఆర్టికల్ ప్రకారం జీవించే హక్కును త్వరగా కేసులను నడిపించే హక్కులను ఉల్లఘించడంతో పాటు బెయిల్ రాకపోవడంతో సంవత్సరాల తరబడి జైలు గోడల మధ్య మగ్గిపోతున్నారని అన్నారు. ఖైదీల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికులు, రైతులు నిరసన కార్యక్రమాలు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉప, ఆఫ్‌స్పా వంటి క్రూరచట్టాలను రద్దు చేయాలని, జైలులో బందీలుగా ఉన్న కామ్రేడ్ కిరణ్, సుజాత, దేవా, జిలాల్, రమేష్, భరత్, జైలాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని జైలు నిబంధనలు సవరించాలని, దేశ ప్రకృతి వనరులను రక్షించుకునేదుకు ఆదివాసీలు కొనసాగిస్తున్న పోరాటాలపై రాజ్యం, అణచివేతను తక్షణం ఆపి వేయాలని, శతృవ్యూహాత్మక సమాధాన్ ప్రహార్‌ను నిలిపివేయాలని, నూతన పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని అరుణ డిమాండ్ చేశారు.

## మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూప స్కూల్ మహాలక్ష్మి, త్రివేణి స్కూల్ మంజుల, గర్ల్స్ హై స్కూల్ (సారపాక) రమ, చిన్మయి స్కూల్ ప్రసన్నలక్ష్మి, బీ.సీ హాస్టల్ అపర్ణలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు నందూరి అనురాధ మాట్లాడుతూ .. ఉపాధ్యాయులు రాబోయే తరానికి దిక్సూచి, ఉపాధ్యాయ వృత్తి అతిపవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.నర్మద, వరలక్ష్మి, విజయలక్ష్మి, గంగాభారతి, మల్లికా, ప్రభామణి,లలిత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు టోర్నమెంట్‌లో గెలిచే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

**-డిడి రమాదేవీ**

భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త :



త్వరలో జరగబోయే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఆటలో గెలిచే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులతో పాటు వార్డెన్లు, పీడీలు, పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి సంబంధిత రిసోర్స్ పర్సన్, ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ల కొరకు స్కూల్ లెవెల్, డివిజన్ స్థాయి పోటీలలో మన యొక్క పిల్లలు చాలా బాగా వారి యొక్క ఆటలలో నైపుణ్యం ప్రదర్శించారని, ఇదే స్ఫూర్తితో స్టేట్ లెవెల్‌లో ఆడే విధంగా సంబంధిత పీడీలు, పీఈటీలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ప్రతి ఆటలో మన పిల్లలే గెలిచే విధంగా చొరవ చూపాలని అన్నారు. పిల్లలకు మరిచు సంబంధిత పిడిలు, పిఈటిలకు కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చామని, పిల్లలు మూడు రోజులు మన దగ్గరే ఉండి ప్రతి ఆటలో పాల్గొంటారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేశామని, అలాగే సొసైటీ లెవెల్‌లో కూడా క్యాంపులు నిర్వహిస్తామని అన్నారు. అక్టోబర్ మాసంలో స్టేట్ లెవెల్ క్రీడల ఏటూరు నాడారంలో జరుగుతాయని, వారికి సరిపడా పౌష్టికరమైన ఆహారంతో పాటు పండ్లు, ఫలహారాలు మూడు రోజులు అందుబాటులో ఉంచాలని, పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత సంబంధిత ఫుడ్ కమిటీపై ఉందని అన్నారు. క్రీడలు తిలకించడానికి వచ్చే అతిధులకు గౌరవ మర్యాదలు, పిల్లలను క్రీడలు అయిపోగానే వారి గమ్యస్థానాలకు చేర్యడానికి అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రత్యేకమైన కమిటీలు ఏర్పాటు చేశామని, అందరం కలిసి జరగబోయే క్రీడలను ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారి డాక్టర్ వీరు నాయక్, ఏసీఎంఓలు రమణయ్య, రాములు, ఏటీడీఓలు నరసింహారావు, రూపాదేవి, చంద్రమోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వచ్చిన పిఈటీలు, పీడీలు, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ సర్కారులో మారుతున్న పట్టణాలు, పల్లెల రూపురేఖలు

*బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతొందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పేర్కొన్నారు. బోనకల్ మండలకేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలసి ఆయన పరిశీలించాఉ. అలానే ఎంపీపీ నిధుల నుండి రూ. 3లక్షలతో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను స్దానిక ప్రజాప్రతినిదులతో కలిసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీఆర్ఎస్ సర్కారులో ప్రస్తుతం పట్టణాలు, పల్లెల రూపురేఖలు మారుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అభివృద్ది సంక్షేమ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అందరం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, డీపీవో, తహాశీల్దార్ రావు రాధిక, ఎంపీడీవో వేణుమాదవ్, ఏఈ శ్రీనివాసరావు, ఎంపీ ఓ సత్యనారాయణ శాస్త్రీ, ఆర్ఐలు లక్ష్మణ్ నాయక్, సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.




## ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

*ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*



గత నెలలో మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ వేమిరెడినడ సుధాకర్‌రెడ్డి ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన అంశంపై సంబంధిత అధికారులు డీఈఈ సాంబశివ రావు, ఏఈఈ సుజితలు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి ఆ గ్రామ మాజీ సర్పంచ్ బండారు నర్సింహారావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం రిపేర్ చేయించుటకు ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి స్దానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క ద్వారా పంపుతామని అధికారులు తెలిపారు. వీరి వెంట ఆ గ్రామ రైతు వేమిరెడినడ రామకోటరెడ్డి, మండల మైనార్టీ సెల్ షేక్ జానీబాష తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధులను గుర్తించండి

*మధిర, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*



అసంక్రమిక వ్యాధులైన షుగర్, బీపీ గుండె జబ్బులు క్యాన్సర్ వాటిపై దృష్టి సారించి ప్రజలకు ప్రత్యేకమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్ డా॥ సురేష్ వైద్యులను సిబ్బందిని కోరారు. మంగళవారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రజా ఆంగ్యంపై ప్రత్యేక దృష్టి సారించివైద్య సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్దాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు వ్యాధుల గుర్తింపును చేపట్టాలని సూచించారు. రేపటినుండి ఇంటింటికి జ్వరాలు సర్వే పారామెడికల్ బృందం పీహెచ్‌సి వైద్య అధికారులు డా॥ వెంకటేష్, డా॥ శశిధర్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి జిల్లా కో ఆర్డినేటర్ హెచ్‌ఈవో సత్యనారాయణ, పీహెచ్‌సి సిబ్బంది, పీహెచ్‌ఎన్ గోలి రమాదేవి, హెచ్‌ఈవో గోవింద్, హెచ్‌ఎస్ సుబ్బలక్ష్మీ, హెచ్‌ఎస్ లంకా కొండయ్య, హెచ్‌వి బి కౌసల్య, డీఈవో కిరణ్,ఎఎన్ఎంలు, హెచ్‌ఏలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు



*మధిర, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన గణిత ఉపాధ్యాయుడు మేడేపల్లి శ్రీనివాసరావును మంగళవారం మాటూరు గ్రామస్తులు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం దీనిసాయికృష్ణమాచార్యులు అద్యక్షతన పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో వై ప్రభాకర్,గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావుల ఆద్వర్యంలో ఘన సన్మానం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని వారి కృషి, పట్టుదలతోనే భావిభారత పౌరులుగా యువత ఎదుగుతారనిఅన్నారు. విద్యార్ధుల పట్ల నిరంతరం ఆలోచించే శ్రీనివాసరావు లాంటి ఉపాధ్యాయులకు అవార్డులు సామాన్యమైనవని విద్యార్ధులు సాధించే ఫలితాలు వారి ఎదుగుదలే ఉపాధ్యాయులకు అసలైన గౌరవమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్దగా విని విద్యార్ధులు సద్వినియోగంచేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, కంచిపోగు ఆదాము, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు,వేము రాములు, బానోత్ బావ్‌సింగ్, పీఈటి రమాదేవి, పీ లక్ష్మీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి ఎంపి సెంటర్‌లో అన్నదానం

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*
కామేపల్లి ఎంపీ సెంటర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నాం 12గంటలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు.భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## దళితబంధు లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### *రాష్ట్ర ప్రభుత్వం రూ. 2006కోట్లు నిధులు మంజూరు*



*చింతకాని, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
మండల దళిత బంధు లబ్దిదారులు ఆందోలన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం తెలిపారు. పాతర్లపాడులో దళిత బంధు ద్వారా వచ్చిన గేదెలను పరిశీలించి అనంతరం రైతు వేదికలు ఏరానపటు చేసిన దళిత బంధు లబ్దిదారులకు ట్రైనింగ్ ప్రోగ్రాంలో మాట్లాడుతూ. ప్రభుత్వం మరో రూ. 2వందల 6కోట్లు నిదులు మంజూరుచేసి చింతకాని మండలం పూర్తి స్దాయిలో గ్రౌండింగ్ చేసి ప్రతిఒక్కరికి దళితబంధు అందేలా చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 1500మందికి గ్రౌండ్ పూర్తిస్దాయిలో చేస్తామన్నారు. మిగిలిన 3600మందికి కూడా నిధులు నగదు రూపంలో కలెక్టర్ ఖాతాలో జమ అయ్యి ఉన్నాయని తెలిపారు. మండలంలో పూర్తి స్దాయి లబ్దిదారులకు వారు ఎంచుకున్న యూనిట్లు అందజేస్తామని, ఎవ్వరు ఆందోలన చెందాల్సిన అవసరం లేదనిఆయన భరోసా ఇచ్చారు. ఇప్పటికే చాలా మంది గ్రామాలలో దళిత బందు గా రాదు. నిధులు అయిపోయాయని పుకార్లు లేపుతున్నారు. అలాంటి వారు మాటలు నమ్మకండి... నా అకౌంట్‌లో రూ. 2వందల 6కోట్లు నిన్న జమ చేశారని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. ఈ రూ. 2వందల 6కోట్లు కాదు... ఇంకా రూ. 36కోట్లు మంగళవారం జమ అవుతాయని తెలిపారు. దీంతో మండలంలో మిగిలి ఉన్న లబ్దిదారులకు అందరికీ పూర్తి స్దాయిలో అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాంద్ర పిచ్చయ్య, ఆలస్యం నాగయ్య, ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, తహాశీల్దార్ మంగీలాల్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకే పత్తిని విక్రయించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*
రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తిని విక్రయించాలని, బయట మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి అబ్దుల్ అలీమ్ కోరారు.ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్‌లోని చెక్ పోస్టును మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులు,రిజిస్టర్‌లను పర్యవేక్షించారు.పలు సలహాలు,సూచనలు చేశారు.సిబ్బంది లక్ష్మయ్య, మునీర్ తదితరుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ముచ్చర్ల వ్యవసాయ గోదాం లోని సివిల్ సప్లాయ్ బియ్యం బస్తాలను పరిశీలించారు.పండితాపురం సంత వద్ద మార్కెట్ ఫీజును కూడా వసూలు చేశారు.ఈ సందర్భంగా అలీమ్ మాట్లాడుతూ...చెక్ పోస్టుల బలోపేతానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మార్కెట్ ఫీజులను వసూలు చేసేందుకు ప్రత్యేక చెక్ పోస్టులను కూడా ప్రధాన సెంటర్‌లలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.6వారాల్లో పండితాపురం సంత వద్ద రూ.72వేల మార్కెట్ ఫీజును వసూలు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో రూ.18కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు రూ.18లక్షల ఫీజులు వసూలు చేసినట్లు తెలిపారు.మొత్తం 40శాతం వసూలు చేయగా మిగిలిన 60శాతం కూడా వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్యూర్టీ గార్డులు చాగర్ల లక్ష్మయ్య, షేక్ మునీర్,రైతులు పాల్గొన్నారు.

## ఆశా డే సమావేశం

*ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*



బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన ఆశాడే సమావేశంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం ఎంపీటీసీ శీలం జయలక్ష్మీలు పాల్గొన్నారు. శిధిలావస్దలో ఉన్న బనిగండ్లపాడు ఆస్పత్రికి ప్రభుత్వం నూతన భవనాన్ని మంజూరు చేసిందని, త్వరలోనే పనులు ప్రారంభిసానతరని వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు వర్షాకాలంలో వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్, అతిసార వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి నివారించాలని వివరించారు. ఆస్పత్రికి నూతన భవనం మంజూరు కావడానికి కృషి చేసిన వారందరికి డా॥ శశిపూర్ణ, వెంకటలాల్, వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో భద్రునాయక్, పీహెచ్‌ఎన్ రాణి, యుడీసీ మమత, సూపర్‌వైజర్ కె వెంకటేశ్వరరావు, పద్మావతి, లతాశ్రీ, హెల్‌నత అసిస్టెంట్‌లు శాయిరెడ్డి, సుధాకర్, వెంకటేశ్వరరెడినడ, ఎఎన్ఎంలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందపురం ఎల్‌లో మహా అన్నదానం



*బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని గోవిందపురం ఎల్ అంగన్వాడీ సెంటర్‌లో కొలువైన వినాయకుని మండపంలో మంగళవారం మహా అన్నదానం నిర్వహించారు. ఆ కమిటీ చైర్మన్ పుచ్చకాయల తిరుపయ్య ప్రారంభించారు. అనంతరం గోవిందపురం ఎల్ గ్రామ భక్తులు అధిక సంఖనయలో పాల్గొని మహా అన్నదానం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల రామారావు, దొంతుపోయిన అచ్చయ్య, ఎర్రగాని వెంకటేశ్వరరావు, షేక్ లాల్మియా, జంగాల నాగేశ్వరరావు, స్వామి, బుజ్జి, ట్రావెల్స్ నాగులమీరా,నల్లమోతు నాగేశ్వరరావు, గోవిందపురం యూత్ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో అన్నదానం

**ముదిగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** మండలంలోని ఎస్సీ కాలనీ యందు యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంకార్యక్రమంలో భక్తులకు స్వయంగా ముదిగొండ గ్రామ సర్పంచ్ దంపతులు మందరపు లక్ష్మీ, ఎర్ర వెంకన్నలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉసికల రమేష్, సుధారాణి, ఎంపీటీసీ దంపతులు బలంతు జయమ్మ, యుగేందర్, వార్డు మెంబర్లు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## మైనార్టీ గురుకుల కాలేజీల్లో అడ్మీషన్లకు ధరఖాస్తులు చేసుకోండి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*



మైనార్టీ గురుకుల కాలేజీల్లో అడ్మీషన్లకు ధరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. జిల్లాలోని మైనార్టీ గురుకుల కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలనిజిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అశ్వారావుపేట, కొత్తగూడెం బాలికల కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, సారపాకలోని బాలికల కాలేజీలో హెచ్‌ఈసీ, సీఈసీ సీట్లు ఖాళీగా ఉన్నాయని, అదే విధంగా పాల్వంచ, ఇల్లెందులో ఉన్న బాలుర కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ సీట్లు ఖాళీగా ఉన్నాయని, భద్రాచలం బాలుర కాలేజీలో హెచ్‌ఈసీ, సీఈసీలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇతర వివరాల కోసం 8520860785 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## మిలీనియం క్వార్టర్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన డైరెక్టర్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*



కార్పోరేట్ ఏరియాలోని ఉద్యోగులకు కొత్త క్వార్టర్ల నిర్మాణం కోసం మంగళవారం సాయంత్రం డైరెక్టర్ పా చంద్రశేఖర్ బర్మాక్యాంప్‌లో ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న క్వార్టర్లను కూల్చివేసి వాటి స్థానంలో నూతన మిలీనియం క్వార్టర్ల నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సివిల్, పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జీఎం పర్సనల్ బసవయ్య, రమేష్‌బాబు, రాజశేఖర్,గట్టుస్వామిలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*సుజాతనగర్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని డివిజన్ అధ్యక్షుడు బోడా అభిమిత్ర అన్నారు. మండల కేంద్రంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ నెల 14,15,16 తేదీల్లో కరీంనగర్ పట్టణ కేంద్రంలో, శుభం గార్డెన్స్‌లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని అనేక సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమించేందుకు పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిని, పూజిత, జ్యోతి, శిరీష, భవాని, నవీన్, వంశీ, మహేష్, రాజ్‌కుమార్, గోపీలు పాల్గొన్నారు.



## శ్రీచైతన్య స్కూల్‌లో ఇంగ్లీస్ క్లబ్

*పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టు కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో ఇంగ్లీష్ క్లబ్ యాక్టివిటీస్ చాలా ఆసక్తింగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీఎస్‌ఆర్‌డబ్ల్యూజేసీ ప్రిన్సిపల్ కీసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచంలో ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతీ విద్యార్థి ఇంగ్లీష్ భాషలో మంచి పట్టు సాధించాలని, ఈ పోటీ ప్రపంచంలో నంబర్‌వన్ స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్,



డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో ప్రత్యేక పూజలు



*పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టనంలోని వినాయక విగ్రహాలను టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ దర్శించుకున్నారు. పాల్వంచలోని జర్నలిస్టు కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి వినాయక విగ్రహాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరసింహారావు, రాళ్లబండి కృష్ణమూర్తి, గగనం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, వీరయ్య చౌదరి, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, ఎస్‌కే బాబా, పండు, రంజిత్, శశి, సందు, యూసఫ్‌లు పాల్గొన్నారు.

## బూడిదగడ్డ ప్రైమరీ స్కూల్‌లో టీచర్స్‌డే

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ దినోత్సవాన్ని బూడిదగడ్డ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయుల వేషదారణలో వచ్చి తమ ముద్దుముద్దు మాటలతో పాఠాలు బోధించారు. అనంతరం టీచర్లను సన్మానించారు. హెచ్‌ఎం లలిత, టీచర్లు భవాని, గాంధీ, జయలత, రమేష్, పేరెంట్స్ కల్యాణ్ సుమిత్రలు పాల్గొన్నారు.



## వీకే7 ఉద్యోగుల సహకార సొసైటీ మూసివేతపై అభ్యంతరాల స్వీకరణ

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 ఇంక్లైన్ ఉద్యోగుల సహకార పరపతి సంఘనకు సంబంధించిన వ్యవహారాలను మూసివేసేందుకు లిక్విడేటర్‌గా జిల్లా సహకార కార్యాలయం సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణను నియమిస్తూ జిల్లా సహకార అదికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంఘంలో సుధీర్ఘకాలంగా తమ వ్యవహారాలను కొనసాగించడం లేదని, ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టడం లేదని, అందువల్ల ఈ సంఘం వ్యవహారాలను ఎందుకు మూసివేయకూడదో, ఈ సంఘంతో సంబంధం ఉన్న వారు తమ తమ అభ్యంతరాలను ఈ నెల 26వ తేదీలోపు జిల్లా సహకార అధికారి కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. ఈ తేదీలోపు ఎవరు రాని ఎడలా ఈ సంఘాన్ని మూసివేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## అధికారులకు పదవీ విరమణ సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలోని పర్సనల్ విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన అధికారులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసచారీలను మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక కేసీవోఏ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో పర్సనల్ జీఎంలు బసవయ్య, ఆనందరావు,కుమార్‌రెడ్డిలు పాల్గొని వారిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కవితా నాయుడు, డీజీఎం పర్సనల్‌లు ధన్పాల్ శ్రీనివాస్, కే.శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, పర్సనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## కేఎల్‌ఆర్ విద్యాసంస్థల సేవలు చిరస్మరణీయం

*పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*



కేఎల్‌ఆర్ విద్యాసంస్థల సేవలు చిరస్మరణీయమని రాజయోగిని బ్రహ్మకుమారి పద్మజ అన్నారు. టీచర్స్‌డే సందర్భంగా కేఎల్‌ఆర్ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. కేఎల్‌ఆర్ విద్యాసంస్థల అధినేత నాగమణికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో చోరీ అయిన కారు పట్టివేత

*పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

ఖమ్మంలో దొంగిలించబడిన ఎటియోస్ కార్ టీఎస్ 09 ఈబీ 5050ను పాల్వంచ పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం నుంచి భద్రాచలం వెళ్తుండగా మంగళవారం దారి మధ్యలో నవభారత్ దగ్గర పాల్వంచ పోలీస్ స్టేషన్ బ్లూకోల్ట్ కానిసేట్టుబుల్ మోడెం వెంకటేశ్వర్లు, హోంగార్డు లక్‌పతిలు అనుమానం వచ్చి అడ్డుకున్నారు. ఈ కారును పట్టుకొని పాల్వంచ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పోలీస్ వాహనం పల్టీ - తృటిలో తప్పిన ప్రమాదం

### - డ్రైవర్ సురక్షితం

*చుంచుపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని సీఎంఆర్ షాపింగ్‌మాల్ వద్ద పోలీస్ వాహనం మరొక వాహనాన్ని చేజింగ్ చేసి పట్టుకునే క్రమంలో అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నందాతండా పంచాయతీ పరిధిలోని బృందావనం బ్రిడ్జి సమీపంలో ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఐ20 కారు అతివేగంగా సుజాతనగర్ నుంచి కొత్తగూడెం వైపు వస్తుండటాన్ని గమనించిన ఎస్సై ఆపే ప్రయత్నం చేయగా కారు డ్రైవర్



ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో హౌసింగ్‌బోర్డు వద్ద టూవీలర్‌ను ఢీ కొని దూసుకు పోతున్న కారును పట్టుకునేందుకు ఎస్సై ఆదేశాల మేరకు డ్రైవర్ పోలీస్ వాహనంతో కారును వెంబడించి పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా విద్యానగర్‌కాలనీ పంచాయతీ సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద పోలీస్ వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. అదృష్టవశాత్తు జీప్ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తప్పించుకున్న ఐ20 కారును పాత డిపో సెంటర్ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. చుంచుపల్లి పోలీసులు ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణేష్ శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు: ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్‌లో పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లాలోని గణేష్ ఉత్సవ సమితి, మత పెద్దలు, రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. నిర్వాహకులు నిమజ్జన తేదీని, నిమజ్జనానికి వెళ్లే ప్రదేశాన్ని, ఏ మార్గం గుండా వెళ్లేది తదితర వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లకు తెలియపర్చాలని చెప్పారు. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాజాగ్రత్తగా ఉండాలన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలను ప్రశాంతమైన వాతావర ణంలో జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగించాలని, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత



వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, పోలీసులు మీకోసం ఉన్నది మర్చిపోవద్దని, ప్రతీ పౌరుని రక్షణ మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ, సబ్ డివిజనల్ సీఐలు, ఎస్సైలు, మున్సిపల్, వీహెచ్‌పీ, మత పెద్దలు, మంటపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



వాసవీ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. వర్తక సంఘం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి మంటపం వద్ద జరిగిన కార్యక్రమంలో కేటీపీఎస్ సీఈ కమతం రవీందర్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను శాలువ కప్పి సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ తెలుగు పండిట్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ వంకధార నరసింహారావు, కరకవాగు జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు హేమలత, కోలాటంలో వందల మందికి శిక్షణ ఇచ్చిన బేరా శ్రీలక్ష్మీలను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, దారం శ్రీనివాసరావు, వాసవీ క్లబ్, వనిత క్లబ్ బాధ్యులు జూలూరి మల్లేష్, జూలూరి మణి, గుబ్బ దుర్గా, వంకధార ఇందిర, దాసరి రాము, బచ్చు శ్రీనివాస్, తాటికొండ సురేష్, గర్రె శివ, కోట శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 15న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహిస్తోన్నట్లు డీఈవో సోమశేఖరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ఎంపికైన ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులు మాత్రమే జిల్లాస్థాయి పోటీలకు అర్హులని పేర్కొన్నారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని అన్ని యాజమాన్యపు పాఠశాలల నుంచి ఇద్దరు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు తీసుకురావాలని చెప్పారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చుంచుపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** చుంచుపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఈ సర్వసభ్య సమావేశం ఉంటుందని, ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

## ఉనికి కోసమే మావోయిస్టు పార్టీ తాపత్రయం

**- ఓఎస్డీ సాయి మనోహర్**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** తెలంగాణలో తమ ఉనికి కోసమే నిషేధిత మావోయిస్టు పార్టీ తాపత్రయం పడుతోందని కొత్తగూడెం ఓఎస్డీ సాయిమనోహర్ అన్నారు. అమాయకపు ఆదివాసీలను ఇన్ఫార్మర్ల నెపంతో హతమార్చడం హేయమైన చర్య అని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మావోయిస్టులు అడ్డుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీల నిరక్షరాస్యత, పేదరికం, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇన్ఫార్మర్ల నెపంలో క్రూరంగా హతమార్చడం హేయమైన చర్య అని చెప్పారు. చాలా మంది మావోయిస్టు దళ నాయకులు, సభ్యులు మావోయిస్టు పార్టీ పట్ల నమ్మకాన్ని కోల్పోయి జనజీవన స్రవంతిలో కలిసి ఏజెన్సీ ప్రాంత అబి.వృద్ధికి నవాకరినస్తుంటే ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్న కొంతమంది స్వార్థ



ప్రయోజనాల కోసం తెలంగాణలో తమ ఉనికిని చాటు కునేందుకు అమా యకపు ఆదివాసీలపై బెదిరిం పులకు, హత్య లకు పాల్ప డుతు న్నారన్నారు. ఇందులో భాగంగానే చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామానికి చెందిన ఇర్పా రాముడు అనే అమాయక ఆదివాసీ ఉప సర్పంచ్‌ను పోలీస్ ఇన్ఫార్మర్ ముద్రవేసి అతికిరాతకంగా మావోయిస్టులు చంపడం జరిగిందన్నారు. మావోయిస్టు పార్టీ చర్యలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని కోరారు.

## పీహెచ్‌సీలో అదనపు వైద్యుడిని నియమించాలి

**జూలూరుపాడు, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జూలూరుపాడులోని పీహెచ్‌సీకి తక్షణమే అదనపు వైద్యుడిని నియమించాలని కోరుతూ ఏఐవైఎఫ్ నాయకులు ధర్నా చేశారు. పేదలకు వైద్య సేవలు అందించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన పేదోడికి వైద్యం అందే పరిస్థితిలో లేదని మండల అధ్యక్ష, కార్యదర్శులు చాంద్‌పాషా, పగడాల అఖిల్‌లు విమర్శించారు. 28 వేల మంది జనాభా ఉన్న మండలంలో 24 పంచాయతీలు ఉన్నాయని, దాదాపు రోజుకు వంద నుంచి 150 మంది వరకు రోగులు వస్తుంటారని, పీహెచ్‌సీలో గతంలో ముగ్గురు వైద్యులు ఉండేవారని, కానీ



డిప్యుటేషన్‌పై వెళ్లిపోవడంతో ఒక వైద్యుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని, వెంటనే అదనపు వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. నరసింహారావు, సమీర్, మహేష్, కార్తీక్, వంశీ, వెంకటేష్, రాము, సురేష్‌లు పాల్గొన్నారు.

# పేదల షాపులను కూల్చడం సరైంది కాదు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



మున్సిపల్ అధికారులు వ్యాపారులపై కొంతకాలంగా పగపట్టినట్లు వ్యవహరిస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా కోర్టు ఎదుట ఉన్న షాపులను కూల్చివేసిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఉపాధి లేని పేదలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతుంటే అధికారులు వారిపై జులుం ప్రదర్శిస్తున్నారని అన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నట్లు భావిస్తే చిరు వ్యాపారులకు ముందుగా నోటీసులు జారీ చేసి కొంత సమయం ఇవ్వాలని, వారికి అనరువుగా ఉన్న చోట వ్యాపారాలు చేసుకునేలా వెసలుబాటు కల్పించాలని అన్నారు. వీధి వ్యాపారులపై ప్రతాపం చూపించే అధికారులకు బడా వ్యాపారస్తులు ఏకంగా జాతీయ రహదారిపై ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, కల్యాణ్, వంశీ, హరికృష్ణలు పాల్గొన్నారు.




## 60 ఎకరాలను ఫారెస్టు అధికారులకు అప్పగించిన రెవెన్యూ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలో ఉన్న గుట్ట ప్రాంతం సుమారు 60 ఎకరాలను జూలూరూపాడు రెవెన్యూ అధికారులు అటవీ అధికారులకు అప్పగించారు. మంగళవారం గుట్ట ప్రాంతాన్ని స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు అటవీ అధికారులు ఎఫ్‌డీవో అప్పయ్య, ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు అప్పగించిన ప్రాంతంలో పెన్సింగ్ వేయించేందుకు సరిహద్దులు నిర్ణయించారు. అశ్వాపురం సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఫారెస్టు భూమిని ఉపయోగించుకున్న దానికి బదులు జూలూరుపాడు మండలంలోని పడమట నర్సాపురంలోని గుట్ట ప్రాంతాన్ని అటవీ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో అప్పయ్య, ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, ఆర్ఐ తిరుపతిరావు, సర్వేయర్లు, లిఫ్టు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ విజ్ఞప్తిపై స్పందించిన అధికారులు

**- సీతారాంపురం గ్రామంలో విచారణ చేపట్టిన తహసీల్దార్**

**ములకలపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో సందర్భంగా ములకలపల్లి మండలం పూసుగూడెం రెవెన్యూ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో 241 సర్వే నంబర్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న భూమిపూజ విచారణ నిమిత్తం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ మంగళవారం నాడు ములకలపల్లి తహసీల్దార్‌ను విచారణ నిమిత్తం ఆదేశించారు. దీంతో సదరు భూమి ప్రదేశాన్ని అధికారులు సందర్శించారు. అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షుడు ఊకె ముక్తేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సోయం బాబూరావు, తుడుందెబ్బ ఆదివాసీ జేఏసీ సంఘాల నాయకులు బాడిశ బిక్షం, సోయం సత్యనారాయణ, కుర్సం రమేష్, ఆరెం ప్రశాంత్, కాక పృద్వీరాజ్, కొండ్రు భాస్కర్, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, తాటి నాగరాజు, కొండ్రు పద్మ, ఊకె పెద్దమ్మాయి మరికొందరు కలిసి తహసీల్దార్‌తో సర్వేనంబర్ 241లోని భూమిని పరిశీలించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కోళ్ల వ్యాపారులు, కార్పోరేట్‌వ్యవసాయం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్నాయని స్థానికులు తెలపగా అధికారులు పూర్తి విచారణ చేశారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అర్హులైన ఆదివాసీలకు పట్టాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.



# మావోయిస్టుల కదలికలపై పోలీసుల నిఘా

**సరిహద్దు అడవులను**

**అణువణువూ గాలింపు**

**గ్రామ గ్రామాన.. సమాచారం**

**మాకు - బహుమతి**

**మీకు వాల్‌పోస్టర్లు**



*గుండాల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు, భూపాలపల్లి జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి మావోయిస్టులు వచ్చారన్న సమాచారంతో గుండాల పోలీసులు అప్రమత్తమయ్యారు. గత కొద్దిరోజులుగా మావోయిల కదలికలపై పోలీసులు నిఘా పెంచడంతోపాటు వారి జాడ కోసం జాగ్రత్తగా వాకబు చేస్తున్నట్లు తెలిసింది. మండలంలోని సరిహద్దు అటవీప్రాంతంలో పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. మండలంలోని గ్రామాలు, పల్లెల్లో సమాచారం మాకు-బహుమతి మీకు వాల్ పోస్టర్లను గోడలపై అంటిస్తున్నారు. పోలీసులు, స్పెషల్ పార్టీ బలగాలతో మావోయిస్టుల కదలికలు, రాకపోకలు, వారికున్న సంబంధాలపై లోతుగా ఆరా తీస్తున్నారు. మండలంలో గ్రామగ్రామాన పోలీసులు విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ మావోయిస్టులతో ఈ ప్రాతం అభివృద్ధి కుంటుపడుతుందని యువత తమ విలువైన జీవితాన్ని కోల్పోతారని, వారికి ఎవరూ సహకారం, ఆశ్రయం ఇవ్వవద్దని వారి కదలికలపై సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడు మావోయిస్టులు మండలంలో సంచరించినా సమాచారం వచ్చేవిధంగా ఇన్‌ఫారమర్ వ్యవస్థను పటిష్టం చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ మండలంలో ఎప్పుడు ఏంజరుగుతుందోనన్న భయాందోళతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారు.

# ఆర్ఓబి ప్లైఓవర్ అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

**సర్పంచ్ పనితీరును**

**అభినందించిన కలెక్టర్**

*బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*

స్దానిక మండల కేంద్రమైన బోనకల్లులో మంగళవారం కలెక్టర్ వీపి గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి పర్యటించారు. బోనకల్ మండల కేంద్రంలోని రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి క్రింద అడ్డుగా ఉన్న బడ్డీలను తొలగించిన స్దలంలో జరుగుతున్న నర్సరీ చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన ఆట బల్లలు ప్రయాణికుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్, అలాగే వారి సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన టాయిలెట్స్, పిల్లర్స్‌కు వేయించిన చారిత్రాత్మకతను తెలిపే బొమ్మలను కలెక్టర్ గౌతమ్ సునిశితంగా పరిశీలించారు. అలానే నూతనంగా రూ. 3లక్షలు ఎంపీపీ నిధుల నుంచి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను స్దానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సర్పంచ్ సైదానాయక్ పనితీరు



ఎంతో ఆర్వోబి ప్లై ఓవర్ చెప్తుందని ఒక పనిని అంత:కరణ శ్రద్దతో చేయడంలో తనకు సాటి ఎవ్వరూ లేరని నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కలు అద్భుతంగా ఉన్నాయని, అలాగే ప్రయాణీకుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన పార్కింగ్, పిల్లల ఆటలు ఆడుకునేందుకు వస్తువులు తదితర ఏర్పాట్లను చూసి సర్పంచ్ సైదానాయక్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వ్యాపారస్తులు తమ షాపుల ముందు వాహనాలు పార్కింగ్ పెట్టకుండా వారికి కేటాయించిన పార్కింగ్ స్దలాల్లోనే పెట్టుకునేందుకు ప్రతి ఒక్కరికి తెలియజెప్పాలని, రోడ్ల వెంబడి వాహనంతో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు వారు కూడా చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ ప్లై ఓవర్ పైన లైటింగ్ లేకపోవడంతో ప్రయాణీకులు అనేక రకాల ఇబ్బందులు పడడమే కాక పలు ప్రమాదాలకు కూడా గురైన సంఘటనలు ఉన్నాయని, అలాగే ప్లై వరకు మెట్లు కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజును కోరగా అందుకు వారు స్పందిస్తూ వాటి ఏర్పాట్లు కూడా పరిశీలించాంటూ స్దానిక ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సర్పంచ్ సైదానాయక్, ఎంపీడీవో బోడిపూడి వేణుమాదవ్, ఎస్సై తేజావత్ కవిత,ఎంపీవో సుబ్రహ్మణ్యాశాస్త్రీ, విద్యుత్ శాఖ ఏఈ ఉమామహేశ్వరరావు, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఈసీ కిరణ్,వైస్ సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, గ్రామ పంచాయితీ కార్యదర్శి దామాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దీవించయ్యా..! గణపయ్యా..!!

**నగరంలోని వినాయక మండపాలను**

**సందర్శించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రత్యేక పూజలు, అన్నదానం**

**కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరు**

*ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 6*



దండాలయ్యా..దీవించయ్యా.. గణపయ్యా అంటూ తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంగళవారం సందర్శించారు. దీనిలో భాగంగా మండపాల వద్ద ప్రత్యేకపూజలు, అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. 14వ డివిజన్ గొల్లగూడెంలోని ఎస్సీ కాలనీ, కుమ్మరిబజారు, రజకబజారు, మెయిన్ సెంటర్లలో, ముస్తఫానగర్‌లోని మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, పంపింగ్‌వెల్‌రోడ్డులో, ప్రభాత్‌టాకీస్ రోడ్డులో, పాతబసా ్టండ్ సెంటర్‌లో, బస్‌డిపోర్డులో, బుర్హాన్‌పురం, రాపర్తినగర్, రేవతిసెంటర్, గట్టయ్యసెంటర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఆ గణపతి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ దొడ్డా నగేష్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, తోట ప్రసాద్, వెనిగళ్ల నాగేశ్వరరావు, కొప్పెర ఉపేందర్, కీసర పద్మజారెడ్డి, కొడాలి గోవిందరావు, అర్వపల్లి శివ, డీవీఎల్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, చల్లా రామకృష్ణారెడ్డి, దుంపల రవికుమార్, చింతమళ్ల గురుమూర్తి, మైనార్టీ నాయకులు ఇమామ్‌భాయ్, మియాభాయ్, అమరగాని వెంకన్న, కానంగుల రాధాకృష్ణ, గుడిపూడి రజనీకాంత్, కంపాటి రమేష్, ఎయిర్‌టెల్ నరసింహారావు, డాక్టర్ ఏ.వి.నాగేశ్వరరావు, ఆటో ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, యువనేత గోపి, బోడా శ్రావణ్‌కుమార్, మేడా విజయ్, రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.



## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానాలు

*కార్పొరేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

ఖమ్మం సాయిగణేష్‌నగర్ వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులకు ఘనంగా సన్మానాలు నిర్వహించారు. వాసవీక్లబ్ ఫౌండర్ పి.సి.గుప్తా 103వ జయంతి వారోత్సవాలు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ప్రపంచ జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ వైస్ ప్రెసిడెంట్స్ కడవెండి శ్రీనివాస్, గెల్లా అమర్‌నాథ్, వాసవీక్లబ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎర్రం సుజాత తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గత అనేక ఏళ్లుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగంగా జర్నలిస ్టలను, ఉపాధ్యాయులను, వివిధ రంగాల్లో పనిచేస్తు గుర్తింపు పొందిన వారిని గౌరవించుకునే సంప్రదాయంలో భాగంగా ఈ దఫా పలువురిని ఎంపిక చేసుకొని వారిని సన్మానించుకోవటం సంతోషదాయకం అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. పత్రికారంగంలో పనిచేస్తున్న అబ్బుగోని సమ్మయ్య (వార్త), కొదుమూరు భద్రయ్య, సంతోష్‌చక్రవర్తి, నూకల మూర్తి, బస్వేశ్వరరావులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు ఓంకార్, గౌరవ అధ్యక్షులు ధనుంజయ్, సెక్రటరీ వెంకటేశ్వర్లు, కోశాధికారి విశ్వనాథం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణిరాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రంగారావు, విజయ్‌కుమార్, ఉపేందర్, బిక్షమయ్య, నాగేశ్వరరావు, కిషోర్, జగన్, సరస్వతి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న ప్రభుత్వ బియ్యం

**- రాత్రి వేళలో మిల్లులకు తరలిస్తున్న వైనం**

*చంద్రుగొండ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యాన్ని అందిస్తుంటే వాటిని వ్యాపారంగా మార్చి కొందరు చంద్రుగొండ మిల్లులకు రవాణా చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదే గ్రామంలో నాలుగో నంబర్ చౌక దుకాణంకు వచ్చిన వారి వద్ద నుంచి బియ్యం కేజీ రూ.7 చొప్పున కొనుగోలు చేసి అయ్యన్నపాలెం జాతీయ రహదారి వెంట ఉన్న రైస్ మిల్లులకు రవాణా చేస్తున్నట్లు సమాచారం. గత కొన్ని నెలల నుంచి జరుగుతున్నట్లు సాక్షాత్తు ఆ షాప్ డీలర్ సామ్రాజ్యం తెలపడం గమనార్హం. మంగళవారం సమాచరం మేరకు నిఘా పెట్టిన వార్తా రిపోర్టర్‌కు పట్టపగలు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కోటా వద్ద నుంచి బియ్యం తీసుకెళ్తున్న వారి వద్దకు వెళ్లి కేజీ రూ.7 చొప్పున కొనుగోలు చేసి తన టూవీలర్ వాహనంపై క్వింటాల్ క్వింటాలు రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు. బియ్యం ఎక్కడ నుంచి కొనుగోలు చేశారని అడిగిన ప్రశ్నకు స్థానిక నాలుగో నంబర్ చౌక దుకాణంలో తన కార్డుపై బియ్యం తెస్తున్నట్లు తెలిపారు. తీరా ఆ దుకాణం వద్దకు వెళ్లి డీలర్‌ను ప్రశ్నించగా మీరు చెప్పిన వ్యక్తి సోమవారమే తన రైస్‌ని తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ వ్యక్తి గత కొన్ని నెలల నుంచి కోటా వద్ద ఉంటూ కోటాలేనే బియ్యం తీసుకెళ్తున్న వ్యక్తులకు మాయమాటలు చెప్పి వారి వద్ద ఉన్న బియ్యాన్ని కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తిని ఎన్నిసార్లు మందలించినా తన ప్రవర్తన మార్చుకోవడం లేదనరి ఆమె తెలిపారు. మంగళవారం కూడా తన కోటా వద్దకు వద్దకు వచ్చిన వారి వద్ద నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు. ఆ వ్యక్తి ఇప్పుడు కాదు కొన్ని నెలల నుంచి ఈ అక్రమ వ్యాపారం చేస్తూ స్థానిక రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి గత కొద్ది రోజుల క్రితమే పట్టుబడ్డాడు. మరలా ఇదే వ్యాపారం చేయడం చూస్తే లక్షల్లోనే సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది. అయ్యన్నపాలెంలో ఒక్కో చౌక దుకాణానికి 250 నుంచి 300 క్వింటాళ్ల ప్రతీ నెలా వస్తున్నట్లు తెలుస్తుంది. దాదాపు అన్ని ఈ వ్యక్తి కొనుగోలు చేసి మిల్లులతో పాటు బయటికి రావాణా చేస్తున్నట్లు తెలుస్తుంది.

**- నన్ను బెదిరిస్తున్నట్లు : డీలర్ సామ్రాజ్య**



నా వద్ద బియ్యం కోసి వచ్చిన లబ్ధిదారుల నుంచి ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆకుల సత్యం బియ్యం కొనుగోలు చేస్తున్నాడు. ఇది పద్ధతి కాదని పలుమార్లు హెచ్చరించినా నువ్వు ఎవరో నాకు చెప్పడానికి అంటూ షాప్ ఏమైనా నీ సొంతదా నీరు ఎవరు నన్ను రావొద్దనడానికి నా ఇష్టం నేను కొంటా ఏం చేసుకుంటావో చేసుకో అంటూ నన్ను బెదరిఇస్తున్నాడు. ఇతను కొన్ని నెలల నుంచి ఇదే వ్యాపారం చేస్తూ నాకు ఇబ్బంది కలిగిస్తున్నాడు. నేనొక మహిళను అని కూడా మర్చితను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడనరి ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కృష్ణవేణి విద్యార్థి

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో హన్మంకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ అండర్ 18 విభాగంలో హైజంప్, రన్నింగ్ ఈవెంట్స్‌లో కృష్ణవేణి కాలేజి విద్యార్థి దామల్ల వివేకచంద్ర అద్భుతమైన ప్రతిభను చాటి రెండు ఈవెంట్లో గోల్డ్‌మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎన్నికైయ్యాడు. గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎన్నికైన దామల్ల వివేక్‌చంద్రను తండ్రి వెంకన్నను, కృష్ణవేణి కాలేజి డైరెక్టర్స్ జి.జగదీష్, ఎం.కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఆ కాలేజి ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రరావు, క్యాంపస్ ఇంఛార్జిలు రామకృష్ణ, భార్గవ్, మాధవరాజులు అభినందించారు.

## అధికారంలోకి రాగానే
# రూ.500లకే వంటగ్యాస్

### జోడో భారత్‌కు మద్దతుగా 8న ఖమ్మంలో జావేద్ పాదయాత్ర

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలోకి తెస్తామని, వంటగ్యాస్ సిలిండర్ ధరను 500 రూపాయలకు తగ్గిస్తామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పేర్కొన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ అధిష్టానం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7వ తేదీ నుండి కాంగ్రెస్ అగ్రనేత రాహూల్‌గాంధీ చేపట్టబోయే భారత్‌జోడో పాదయాత్రకు మద్ధతుగా ఈనెల 8వ తేదీన తాను ఖమ్మం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు జావేద్ తెలిపారు. రాహూల్‌గాంధీ చేపట్టబోయే పాదయాత్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్ట నున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని నిత్యవసర ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవని నేటి పాలకులు వాటిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో కేసీఆర్ తన ఆస్తులను పెంచుకోవడానికి, మోడీ తన దోస్తులకు దోచిపెట్టడానికి పనిచేశారన్నారు. కార్పొరేట్ సంస్థల ఆస్తులు గతంలో కంటే బిజెపి ప్రభుత్వం హయాంలో భారీగా పెరిగాయన్నారు. ఇద్దరూ కలిసి ప్రజలకు గుదిబండలా మారారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారని ఇంతవరకు ఎన్ని నోటిఫికేషన్లు విడుదల చేశారో ప్రజలు చూస్తున్నారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చేది పోయి రెండుకోట్ల ఉద్యోగాలు తీసేసే పనిచేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులన్నీ కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆరోపించారు. బిజెపి అధికారం చేజిక్కించుకోవడానికి మతాల పేరుతో కులాల పేరుతో విధ్వంసం సృష్టిస్తుందని మండపడ్డారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నగర కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8న పాదయాత్ర రఘునాథపాలెం మండలం మూలగూడెం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం మండల ముఖ్యనాయకులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మంది కార్యకర్తలతో నాయకులతో కలిసి పాదయాత్రను విజయవంతం చేస్తామని అన్నారు. కార్పొరేటర్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, ముస్తఫా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దామస్వరూప, కిలారు అనిల్, ఏలూరి రవి, బండి మాధవరావు, గడ్డికొప్పుల ఆనందరావు, బాలాజీ, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, ఓబిసి సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రెంటాల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం

### అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త




గాంధీజీతో పాటు పలువురు మహనీయుల పోరాట ం, త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్ పేర్కొన్నారు. స్థానిక ఎస్.బి.ఐటి ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్‌మీడియా సంయుక్తంగా నిర్వహించి 75 సంవత్సరాల స్వాతంత్ర్య దేశ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బ్రిటీషువారు దేశాన్ని పాలిస్తున్న సమయంలో పలువురు మహానుభావులు చేసిన పోరాట ఫలితంగానే ప్రస్తుతం మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. వారి ఆశయాల సాధనకు యువతీ యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ జి.కృష్ణ మాట్లాడుతూ దేశం నాకేమి ఇచ్చిందని కాకుండా దేశానికి నేనేమి చేశానన్న ఆలోచనతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. భాగంగా దేశభక్తిని రగిలించేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ప్రిన్సిపల్ జి.రాజ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివప్రసాద్, జి.సుభాష్‌చందర్, డి.విక్రమ్, జి.ప్రవీణ్‌కుమార్ కృష్ణప్రసాద్, పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో మువ్వా జన్మదిన వేడుకలు

### పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 6



తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మువ్వా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన వ్యక్తిగత సహాయకుడు పూనాటి శ్రీను ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేక్ కట్‌చేసి కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో రాజకీయంగా అత్యున్నత పదవులను మువ్వా అలంకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. అదేవిధంగా మువ్వా జన్మదినం సందర్భంగా పూనాటి శ్రీను ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లోని అనాథ, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలను, పండ్లు పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు.

# అన్నదానం మహాదానం - తిలక్

కార్పొరేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానమని ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్, ఖమ మ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. నగరంలోని గాంధీచౌక్‌లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా ఉత్సవ మండళ్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. బులియన్ మర్చంట్‌స అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవ మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు. తిలక్‌ను అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. అన్నప్రసాద వితరణ చేసిన తిలక్ భక్తులతో మాట్లాడారు. జనులంతా సుఖశాంతులతో వర్ధిల్లేలా చల్లగా చూడాలని గణనాధుని తిలక్ వేడుకున్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని పెద్దలు పేర్కొన్నారని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నప్రసాదాన్ని వృథా చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి భక్తుడిపై ఉందని తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గణేష్ భక్త మండళ్ళను తిలక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉత్సవ మండళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు. ఓం శ్రీసాయిగణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ బంధు సూర్యం, సెక్రటరీ నకిరికంటి సతీష్, ఇసిసి మెంబర్ గడ్డం శ్రీనివాసరావు, వెగ్గళం విశ్వేశ్వరరావు, గాంధీచౌక్ ఖమ్మం బులియన్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు సమ్మయ్యకు సన్మానం

### ఘనంగా వరల్డ్ పాత్రికేయ దినోత్సవం

కార్పొరేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



వరల్డ్ జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు అబ్బుగోని సమ్మయ్యకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి శుభకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పలువురు పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. జనం సాక్షి నుండి భవానీ సింగ్, క్యాపిటల్ ఇన్‌ఫర్మేషన్ నుండి సంతోష్ చక్రవర్తికి, ప్రజాపక్షం నుండి మాధవరావుకు, నేలకొండపల్లి రిపోర్టర్ పవన్‌కు, సాక్షి నుండి హుస్సేన్‌కు, నవతెలంగాణ నుండి రవి, దిశ పేపర్ నూకల మూర్తి, సూర్యాపేపర్ మేడి రమేష్‌లకు పాత్రికేయ దినోత్సవం సందర్భంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలకోసం పోరాడుతూ అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ నిర్భయంగా వార్తలను అందిస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు మా సంఘం తరుపున పాత్రికేయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదుమూరు భద్రయ్య, పల్లబోతు ప్రసాద్, చేదే జనార్ధన్, వేముల సుధీర్‌బాబు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు సిద్ధంశెట్టి నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి ఉద్యోగం అదృష్టం

**మణుగూరు ఏరియా**

**జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06:*

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని మణుగూరు ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం కారుణ్య నియామకాల్లో భాగంగా ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంస్థ అభివృద్ధికి అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రుల గొప్ప మనస్సును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి రోజు సక్రమంగా డ్యూటీలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వీ.ప్రభాకర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ వీ.రామేశ్వర్‌రావు, ఎ.ఠాకూర్ పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త, సెప్టెంబర్06:*



మండలంలోని రేగులగండి గ్రామంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో దోమల మందు స్ప్రే నిర్వహించారు. సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, రాంప్రసాద్, ఏవీ లక్ష్మి, శారద, లీలా తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా రూ.15లక్షల చెక్కు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓసీ స్టోర్స్‌లో పని చేస్తూ కోవిడ్ బారిన పడి చుంచు శంకర్ మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులకు కోవిడ్ ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షల నగదు చెక్కు మంగళవారం ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వీ.రామేశ్వర్‌రావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వీ.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ

*అశ్వాపురం,సెప్టెంబర్06,ప్రభాతవార్త.*

మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం జర్నలిస్టు డే ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఎంపీపీ ముత్తినేని సుజాత శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,వారి సేవలను గుర్తిస్తూ వారిని గౌరవించడం ఆనందంగా వుందన్నారు.జర్నలిస్టుల సేవలను గుర్తించి సన్మాని ంచడం పట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొడారి వెంకటేశ్వర్లు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,ఎంపీటీసీలు కమటం నరేష్,తాటి పూజిత,జిల్లా,మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్,ఎస్‌కే ఖదీర్,అశ్వాపురం,మొండికుంట సర్పంచులు బానోత్ శారద,మర్రి మల్లారెడ్డి,ఎంపీడీఓ వరప్రసాద్,సూపరింటెండెంట్ ఈశ్వర్,జర్నలిస్టులు కుందూరు శ్రీనివాసరెడ్డి,పినికేసి సురేందర్‌రెడ్డి,కమటం వెంకన్న,రెడ్డి మహేష్,శ్రీధర్‌రెడ్డి,బలరాం,గద్దల ఏడుకొండలు,తోట అశోక్‌కుమార్,కాసరబాద సందీప్,కెవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో సహపంక్తి భోజనాలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06:*



అశ్వాపురం మండలంలోని అరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో మంగళవారం మణుగూరు ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, జమీలా బేగం, అశోక్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు ఎస్‌కె షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేసే..నీకు సలాం

**కరకగూడెంలో ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



జర్నలిస్టు డే సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కరకగూడెం మండల విలేఖరులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సంర్భంగా మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు,జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని,అవినీతి లోసుగులను బయటకు బయటకు తీయగల వేటగాడు..పొలంతో విత్తును మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ఎలా దారపోస్తాడో,ఒక వార్తను సేకరించడానికి,విలేకరి తన సర్వశక్తులూ ఉపయోగిస్తాడు,అతనిది బ్రతుకు పోరాటమైతే..ఇతనిది మంచిని బ్రతికించాలనే ఆరాటం..జర్నలిజం బ్రతుకు అక్షరాల వెంట పరిగెడుతుంది..ఉరుకుల పరుగుల జీవితంలో, తన చుట్టూ ఎన్ని సమస్యలు చుట్టు ముట్టినా తట్టుకుని సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే తపనతో కనిపించిన ప్రతి దాంట్లో జర్నో కోణాన్ని వెతుక్కుంటాడు అలా కామన్ మ్యాన్‌లా ఆలోచించి జర్నీ మెదలు పెడతాడు జర్నలిస్ట్..కానీ ఈ వేదన నిజమైన జర్నలిస్టుకు మాత్రమే అర్థమవుతుంది..నువ్వు అనుకుంటావు అక్షరాలకు ఊపిరి పోస్తున్నా అని.కాని నీకో గుర్తింపును ఆ అక్షరాలే సంపాదిస్తాయనే విషయాన్ని విస్మరించకు జర్నలిస్టు మిత్రుమా ..ఎందుకంటే అమ్మకంటే అత్యుత్తమమైనది అక్షరం.ఆ అమ్మను పిలవాలంటే అక్షరమే తోడవ్వాలి మరి..ఇదే నిజమై జర్నలిజం.

## మంచి నీటి సమస్యను పరిష్కరించాలి

**మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు**

**సీపీఎం నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06:*



మణుగూరు మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.మాధవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ నాయకులు కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో 15 రోజులుగా మంచి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలన్నారు. ఇంటెక్‌వెల్‌లో గోదావరి వరద కారణంగా పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించే చర్యలు వేగవంతం చేయాలన్నారు. గద్దల శ్రీనివాసరావు, టీవీఎంవీ ప్రసాద్, వీరయ్య, కోటయ్య, నాగేశ్వర్‌రావు, లెనిన్‌బాబు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

*అశ్వాపురం,సెప్టెంబర్06,ప్రభాతవార్త.*



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.మల్లెలమడుగుకు చెందిన బూసాని నాగన్నకు 34000, గొడుగు రమాదేవికి 17000,కోడి అలేఖ్యకు 20000,కడమంచి రాజేష్‌కు 25000రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి,ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,టీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్,నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు లంకెల రమేష్,చిలకా వెంకటరామయ్య,మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మల్లెలమడుగు గ్రామశాఖ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, ఈసంపల్లి సురేష్,రాధాకృష్ణ,కాటూరి నవీన్,కడమంచి బుజ్జయ్య,కమటం సురేష్,కాకర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పామాయిల్ మొక్కలను ధ్వంసం చేసిన అధికారులు

*దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముష్టిబండ సమీపంలోని వడ్లగూడెం రోడ్‌లో ఓ రైతు పొలంలో అక్రమంగా ఉంచిన నకిలీ పామాయిల్ మొక్కలను మంగళవారం అధికారులు ధ్వంసం చేయడం జరిగింది. ముష్టిబండ గ్రామ పరిదిలోని గుర్రాల కోటేశ్వరావు పామాయిల్ తోటలో నాసిరకం పామాయిల్ మొక్కలు పెంచుతున్నారని రైతులు సమాచారం ఇవ్వగా మంగళవారం అధికారులు ఆ తోటకు వెళ్ళడం జరిగింది. పామాయిల్ తోటకు వెళ్ళి చూడగా దాదాపు 800ల వరకూ నాసిరకం మొక్కలు ఉండటం గుర్తించి అట్టి మొక్కలను





రైతులకు విక్రయించడం చట్టరీత్యా నేరం అని అవగాహన కల్పించి రెవెన్యూ, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఆయిల్‌ఫెడ్ సమక్షంలో ఆ మొక్కలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జోన్ పరిధిలోని ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట నుండి మాత్రమే మొక్కలు తీసుకోవాలని, దళారులను ఆశ్రయించవద్దని, నాసిరకం మొక్కల నుండి ఫలసాయం లభించదని సూచించారు.

## సమసమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

సమసమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించారు. గురువు లేనిదే సమాజం లేదని, ఎవరు ఏ స్థితిలో ఉన్నా అందుకు కారణం ఉపాధ్యాయులేనని చెప్పారు. ఉపాధ్యాయులు అజ్మీరా మంగమ్మ, బాదావత్ రమేష్, ధరావత్ సైదులును సన్మానించారు. లయన్స్ క్లబ్ 105 సంవత్సరాల పురస్కరించుకొని 105 మంది ఉపాధ్యాయులకు అవార్డులను అందించారు.

## బావిలో పడి యువ రైతు మృతి

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*




గిరిజన యువ రైతు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన గోవింద్రాల గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన కథనం మేరకు..... అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హట్కర్ రమేష్ (24) మిర్చి తోటకు నీళ్ళు కట్టేందుకు మోటర్ స్విచ్ వేసేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో జారి పడి మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య శిరీష స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఆనంద్ పవార్‌కు ర్రాష స్థాయి ఉత్తమ అవార్డు

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ ఆనంద్ పవార్ ఉత్తమ అధ్యాపకుడిగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రబారతిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆనంద్ పవార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డీఎస్, కామర్స్ ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా పవార్‌కు అవార్డు రావడం పట్ల బర్లగూడెం వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల ఇన్‌చార్జీ విద్యాశాఖ అధికారిగా కొత్తపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం ఎంఆర్‌సిలో బాధ్యతలు స్వీకరించారు. వైరా మండల ఎంఈవోగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య కామేపల్లి మండల అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లులకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ సిఆర్పీలు మోహన్, రమేష్, చందులాల్, సక్రామ్, ఎమ్మార్సీ శ్రీను, రఘుపతి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కాగా సమగ్ర విద్యాభివృద్ధికి, ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయడం జరుగుతుందన్నారు.

## తిరుమలకుంటలో సిసి కెమెరాల ఏర్పాటు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ పంచాయతీలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయగా మంగళవారం స్థానిక సిఐ బొమ్మెర బాలకృష్ణ వాటిని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించడం జరిగింది. తిరుమలకుంట పంచాయతీలోని ప్రధాన కూడలిలో 8 సిసి కెమేరాలు ఏర్పాటు చేయగా పంచాయతీ కార్యాలయంలో వాటిని సిఐ ప్రారంభించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సిసి కెమేరా 100 మంది పోలీస్‌లతో సమానమని, సిసి కెమేరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని పేర్కొన్నారు. గతంలో జరిగిన దొంగతనాలు, వివిధ రకాల సంఘటనలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సహకారంతో గ్రామ రక్షణ అభివృద్ధిలో భాగంగా పోలీస్ వారి పిలుపు మేరకు ప్రజల ప్రోత్సాహంతో సిసి కెమేరాలును ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ఇదే విధంగా మండలంలోని మిగతా పంచాయతీల్లో కూడా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సున్నం సరస్వతి, ఉప సర్పంచ్ జుజ్జూరు రాంబాబు, ఎంపిటిసి నారం నాగలక్ష్మి, తెరాస మండల కార్యదర్శి వెంకన్నబాబు, మాజీ సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా జన్మదినోత్సవ వేడుకలు



*దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్6 ప్రభాతవార్త :*

పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రధాన మిత్రుడు, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు పుట్టినరోజు వేడుకలను స్థానిక మండల టిఆర్‌యస్ యువజన నాయకులు సాయిల నర్సింహారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. స్థానిక బాలాజీ సెంటర్ లో బహిరంగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మందలపల్లి రింగ్ రోడ్ లో కూడా జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటేలా టిఆర్‌యస్ నాయకులు పర్వతనేని ప్రసాద్ సమక్షంలో నిర్వహించారు. మందలపల్లి నుండి దమ్మపేట వరకు ద్విచక్రవాహనాలపై ర్యాలీ నిర్వహించి తమ అభిమాన నాయకుడిపై పూలజల్లులు కురిపించారు. ఈ సందర్బంగా వైద్యశాలల్లో రోగులకు, వృద్దులకు పాలు పండ్లు అందించారు. కార్యక్రమంలో మండల టిఆర్‌యస్ యువజన విభాగం అధ్యక్షులు చామర్తి గోపిశాస్త్రి, నాగభూషణం, రైతుబంధుసమితి నాయకులు దారా యుగంధర్, టిఆర్‌యస్ నాయకులు దారా మల్లికార్జునరావు, మానస నాని, చిన్నశెట్టి యుగంధర్, కొండపల్లి కృష్ణమూర్తి, ముత్యాల సురేష్, కుప్పాల మధు, పొట్లూరి ప్రవీణ్, నర్సరీ పండు, పానుగంటి లోకేష్‌బాబు, చెన్నారావు, జెట్టి వెంకట్, చిన్నశెట్టి రమేష్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ కార్మికుల నిరాహార దీక్షల విరమణ



*దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

పలు సమస్యల సాధనకై గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పంచాయతీ కార్మికులు మంగళవారం అదికారుల హామీతో దీక్ష విరమింపచేశారు. పంచాయతీ కార్మికుల నిరసన భాగంలో 6వ రోజు పట్వారిగూడెం గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొని దీక్ష కొనసాగించారు. అనంతరం ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ పసుపులేటి కృష్ణ కార్మికులతో మాట్లాడుతూ మీరు గత ఆరురోజులుగా నిరసన తెలియజేస్తున్నారని మీ వేతనాలు పెంపుకై, ఆరోగ్యభద్రత, ఇన్స్యూరెన్స్‌కై మీ న్యాయమైన డిమాండ్‌లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి వివరిస్తామని, న్యాయం జరిగేలా చూస్తామని పంచాయతీ కార్మికులతో తెలిపారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షలను విరమింపచేసినారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, బెజవాడు రాము, పండూరి వీరబాబు, సంకుపాక ధర్మ, పెరుమల రాంబాబు, గొర్రెపాటి బసవయ్య, అన్నవరం ప్రబాకర్, రాములు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌డే వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జర్నలిస్టుడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత్రికేయులు వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు సుభాకాంక్షలు తెలిపి సమాజంలో పాత్రికేయులు చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై జర్నలిస్టులు అండగా ఉంటారని అన్నారు. ప్రజల్లో జర్నలిస్టులకి అంతస్థానం పొందడానికి వారు పడ్డ కష్టాలు వర్ణించలేనివని అన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ డే మరియు వాసవిక్లబ్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్త పుట్టిన రోజు పురష్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బోగవల్లి రాంబాబు, కుమార్‌రాజ, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలో ఆసరా పింఛను కార్డులను లబ్దిదా రు లకు మంగళవారం సర్పంచ్ గొంది లక్ష్మణరావు 24 మందికి వృద్ధాప్య, వికలాంగ, ఒంటరి, వితంతు పింఛన్‌లు మంజూరి కాగా వారికి వాటిని లబ్దిదారులు అందజేశారు. నూతన పింఛను దారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతీనెల ప్రభుత్వం తరపున భరోసాగా ఆసరా పింఛను ద్వారా వచ్చే నగదు మాకు ఎంతో ఉపయోగ పడతాయని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు

# డిజెలకు అనుమతి లేదు: ఎస్సై వీరప్రసాద్



**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** వైరాలో నిమజ్జనం రోజు శోభయాత్రలో డిజెలకు అనుమతి లేదని నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. నిర్వాహకులు నిమజ్జనం తేదిని, నిమజ్జనానికి వెళ్లే ప్రదేశాన్ని, ఏ మార్గం గుండా వెళ్లేది తదితర వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలి. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి. కులమతాలకు అతీతంగా పండుగలను ప్రశాంత వాతావరణం జరుపుకునే సంప్రదాయాన్ని అలాగే కొనసాగించాలి. గణేష్ నవరాత్రి ఉత్సవాలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా అందరూ సమకరించాలని అన్నారు. ఎస్సై మాట్లాడుతూ నిబంధనలను పాటించి గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభయాత్ర జరుపుకోవాలని అన్నారు. వినాయక ఉత్సవాల్లో, శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని, ఘర్షణలు గాని జరగకుండా చూడటం మనందరి బాధ్యత అని, ఏ రూపంలో ఉన్న దేవుడు ఒక్కరే అని అన్నారు. అన్ని మతాల వారు కలిసి పండుగలు జరుపుకోవడం గొప్ప ఆచారమని, ఇది ఎంతో అభినందించాల్సిన విషయం అని అన్నారు. సోసల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు అని, ఏ చిన్న సమస్య ఉన్న పోలీస్ వారికి తెలియజేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు కాల్ చేయాలని సూచించారు. పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకో వాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులంతా మంచి కండిషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే శోభయాత్రకు వినియోగించాలని సూచించారు. ఆధ్యాత్మిక వాతావరణం చక్కగా కనిపించే విధంగా చూడాలని, మద్యం సేవించి శోభయాత్రలో పాల్గొనవద్దని సూచించారు. నిర్వాహకులు చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురా వద్దని, నిర్దేశించిన విధంగా క్రమపద్ధతిలో శోభయాత్రలో పాల్గొనాలని పోలీస్‌శాఖ సూచనలు పాటించాలని కోరారు. శోభయాత్రలో డిజెలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు పాటించకపోయినా, శోభయాత్రలో డిజెలు వాడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా శోభయాత్ర సమయంలో విద్యుత్ తీగలు విగ్రహాలకు తగలకుండా చూసుకోవాలని, ఇనుప విద్యుత్ స్థంభాలు ఉన్నచోట జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా మండపాల నిర్వాహకులంతా పోలీసుల సూచనలు పాటించాలని, వారికి కేటాయించిన నెంబర్ల ప్రకారం విగ్రహాలను తరలించేలా చూసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాలకు కేటాయించిన నెంబర్ల ప్రకారం, సమయాన్ని విధిగా పాటిస్తూ నిమజ్జన శోభయాత్ర జరుపుకోవాలని కోరారు. నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన ఊరేగింపులో ఎట్టి పరిస్థితుల్లోను డిజెలను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, సమస్యలు సృష్టించే ప్రయత్నం ఎవరు చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. వినాయక నవరాత్రులు, నిమజ్జనం ప్రభుత్వంతో పాటు జిల్లా యంత్రాంగం నిర్దేశించిన విధంగా జరుపుకోవాలని వారు సూచించారు. మండపాల వద్దకు ఏ శాఖ అధికారులు వచ్చిన సహకరించాలని, మైక్ సిస్టమ్, శబ్ద కాలుష్యం లేకుండా ఇతరులకు ఇబ్బంది లేకఉండా పరిమితి మేరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. నిమజ్జన దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా సంతోషంగా సంబరాలు జరుపుకోవాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. చట్టవ్యతిరేక పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# విజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** వైరా విజ్ఞాన పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ రుంజా జయప్రకాశ్, ఉపాధ్యాయ బృందం పూలమాల వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రుంజా జయప్రకాశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని మించినది ఏది లేదని, ఎంతటి స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థియే అని, భావితరాలకు అత్యున్నత బాటలు వేసేందుకు ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేశారు. ఈ వేడుక సందర్భంగా ఉపాధ్యాయులందరూ కలిసి కరస్పాండెంట్ జయప్రకాశ్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రుంజా జయప్రకాశ్, వారి సతీమణి మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గురువు దైవంతో సమానం

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:** సమాజ గమనాన్ని మార్చేది గురువేనని గురువు దైవంతో సమానమని వక్తలు అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం రోజు టీచర్లను ఘనంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా నాయకులు మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాణానికి మూల స్థంభం లాంటి వారని జ్ఞానాన్ని వారు పంచి ఇంజనీర్లు డాక్టర్లను రాజకీయవేత్తలను ఇతరత్రా తీర్చిదిద్ది సమాజంలో ఉన్నతంగా గడిపేందుకు కావాల్సిన బుద్దులు అందించే వారే గురువు అని అన్నారు. మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, హెచ్ఎంలు గంజనబోయిన రామకృష్ణ, రంగారెడ్డి, టీచర్ సరికొండ రూప, గవర్నమెంట్ స్కూల్ హెచ్ఎం మోహన్‌రావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి వెంకటేష్, నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, కొల్లా రాంబాబు, గజ్జల కృష్ణమూర్తి, చింతలపాటి వెంకటేశ్వరరావు, అబ్బూరి రామకృష్ణ, శీలం పిచ్చిరెడ్డి, వై.బుచ్చిరామారావు పాల్గొన్నారు.



# ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులు మరలా ఇక్కడే ఉద్యోగం చేసే విధంగా చూడాలి

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ లెటర్లను క్యాన్సల్ చేపించి డిప్యుటేషన్‌పై వెళ్లేలా చూడాలని, వీకేవోసీ త్వరగా ప్రారంభిస్తే ఉద్యోగులందరూ మరల ఇక్కడే ఉద్యోగం చేసే విధంగా చూడాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. మంగళవారం ఆర్‌సీహెచ్‌పీలో హెచ్‌వోడీ డీవైజీఎం వెంకటేశ్వరరావుతో సుదీర్ఘంగా చర్చించారు. ఆర్‌సీహెచ్‌పీలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే గౌస్, మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, బ్రాంచి కమిటీ నిమ్మల రాజేశ్వరరావు, శంకర్‌బాబు, రాంచందర్, ఉమేష్, ప్రభాకర్, క్రాంతి పాల్గొన్నారు.

## నేటి నుంచి రెండవో విడత కౌన్సెలింగ్

**చుంచుపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** ఎంసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో సీట్లు పొందేందుకు ఈ నెల 7వ తేదీ నుంచి రెండవ విడత కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. మొదటి విడతలో సీటు రాని వారు రెండవ విడతలో తమ సర్టిఫికెట్ల పరిశీలన చేయించుకొని వెబ్ ఆప్షన్లు కేటాయించుకోవచ్చని చెప్పారు. 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్లాట్ బుకింగ్, 9 నుంచి 12వ తేదీ వరకు స్లాట్ బుక్ అయిన వారికి సర్టిఫికెట్ల పరిశ్రలన, 9 నుంచి 14వ తేదీ వరకు ఆప్షన్లు పెట్టుకునే అవకాశం, 14వ తేదీన ఆప్షన్ల ఫ్రీజింగ్, 17వ తేదీన సీట్ల కేటాయింపు, 17 నుంచి 22వ తేదీ వరకు ఆయా కళాశాలల్లో ట్యూ షన్ ఫీజు చెల్లించి జాయిన్ కావాలన్నారు. రెండో విడతలో కూడా సీట్లు రాని వారి కోసం 25వ తేదీన ఫైనల్‌ఫేస్‌కౌన్సిలింగ్ ఉంటుందన్నారు.

## ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాల పంపిణీ



**కారేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆయుర్వేద క్లినిక్‌లో ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాలను ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ కోటిరత్నం, మండల వైద్యాధికారి యాసా హన మంతరావులు పంపిణీ చేసారు స్తానిక ఎఎన్ఎం, ఆశ వర్కర్లకు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆయుర్వేద మందులను ప్రభుత్వం సరపరా చేస్తుందని వాటిని మనం వినియోగించుకోవాలని కోరారు. ఆయుర్వేదానికి సంబందించి అందరికీ తెలిసే విధంగా ప్రచారంలోకి తీసుకవచ్చే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, సిహెచ ఓ భద్రయ్య, స్వాతి, ప్రభాకర , పద్మ, సూర్యం, జ్యోతి, పల్లెదవాఖానా వైద్యులు రేవంత్, రంజిత్, తేజస్విని, తేజశ్రీ, ప్రబంధ పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్ కింద బోలారా ట్రాలీ పంపిణీ



**కారేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** సింగరేణి మండలం కారేపల్లికి చెందిన ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు బిందె రమేష్‌కు వైరా ఎంఎల్‌ఏ లావుడ్యా రాములునాయక్ క్యాంపు కార్యాలయంలో దళితబంధు యూనిట్ బొలారో పికప్ ట్రాలీని అందజేసారు ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడతూ దళితుల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ దళితబంధు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు ఆర్థికంగా దళితులు బలోపేతమయ్యే క్రమంలో వారు ఎంచుకున్న యూనిట్ల ద్వారా లబ్ధిపొందవచ్చున్నారు ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తాతా మధు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఎంపిపి మాలోతు శకుంతల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ప్రముఖన్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, మండల తెరాస ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, తొడిదలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, ఈదర కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల్లో అన్నదానం

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు పాల్గొన్నారు., పాత పాల్వంచలోని బత్తుల మధుచంద్, బొల్లోరిగూడెంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, అనుదీప్, బత్తుల మధుచంద్, హర్షవర్ధన్, బాడిశ శంకర్‌రావు, కేశవబోయిన కోటేశ్వరరావు, బ్యాంకు చారీ, వెంకటనారాయణ, గోపాల్, లింగాల రవి, కోరం రాజేష్, రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు, బర్ల అన్వేష్, మండిగ రమేష్, పవన్, ప్రశాంత్, ప్రవీణ్, వంశీకృష్ణలు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి సీపీఎం పార్టీలో చేరికలు



*పెనుబల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త ::*

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పెనుబల్లి మండల యువ నాయకులు బెజవాడ సాయి శేషు తన అనుచరవర్గంతో మంగళవారం సీపీఎం పార్టీలో చేరారు. వియం. బంజర్‌లో జరిగిన కార్యక్రమంలో భారతి మాట్లాడుతూ నూతన చేరికలతో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రావు, గాయం తిరుపతిరావు,తాండ్ర రాజేశ్వరరావు, నల్లమల అరుణ్ ప్రతాప్, చిమట విశ్వనాథం, మామిళ్ళ వెంకటేశ్వర్లు, మిట్టపల్లి నాగమణి, గుడిమెట్ల బాబు, సింగిశాల ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

*కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*



బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం కల్లూరు రైతువేదిక నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ మాట్లాడుతూ ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. పల్లె, పట్టణాలలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ప్రతి ఓటర్‌ను కలిసి చరవాణిలో గరుడయాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఆ యాప్‌లో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు ఒకరినొకరు సహకరించుకుంటూ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, ఎఎస్ఎ కవిత, విఓఏలు, ఆర్ఐలు అన్వర్, స్టాలిన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు

*కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జన్మదిన వేడుకలను మంగళవారం కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కాటేపల్లి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెరాస జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మువ్వా విజయ్‌బాబు అనుచరగణంతో యువత సుమారు 200 బైకులతో, 100 కారులతో, 200 ఆటోలతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 2 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. యువత ఆనందోత్సాహాలతో, టపాసులతో, బాణాసంచా కాలుస్తూ భారీ కేక్ కట్ చేసి మువ్వా విజయ్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరులో పండుగ వాతావరణం నెలకొంది. వేడుకలకు ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ముఖ్య అతిధిగా హాజరవ్వగా ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ సభ్యులు భారీ ఎత్తున హాజరై మువ్వాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గణనాథునికి ఎస్ఐ ప్రత్యేక పూజలు

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*

నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో మనం యూత్ ఏర్పాటు చేసిన గణనాథుడికి తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానంను ఆయన ప్రారంభించారు. గణేస్ నవరాత్రి సందర్భంగా మనం యూత్ ఉత్సాహంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతాదరణంలో జరగాలని, ఏలాంటి ఘర్షణలకు తావు లేకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా ఉత్సవాల్లో అవాంచనీయ సంఘటనలకు పాటు పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ముఖ్యంగా నిమజ్జనం నిర్వహించేటప్పుడు ప్రశాంతంగా శోభయాత్ర నిర్వహించి చెరువులు దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనం యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు చామకూర ఉపేందర్, చామకూర దుర్గాప్రసాద్, మేకల నందకుమార్, శివ, శశి,నందు,మహేష్, చామకూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా పుట్టిన రోజు వేడుకలు



*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వ10 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ సూరిబాబు, మాజీ కౌన్సిలర్ బాబురావు,కూకలకుంట దయాకర్, కొల్లి నాగేశ్వరరావు, విష్ణు, సీత, రాజేష్, దుర్గమ్మ, దొడ్డా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు, కండక్టర్లు ఏకాగ్రతతో విధులు నిర్వహించాలి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి డ్రైవర్లు, కండక్టర్లు విధుల నిర్వహణలో ఏకాగ్రతతో ఉండాలని, అప్పుడే పనిలో మంచి ఫలితాలు సాధిస్తారని సీఐ టి. కరుణాకర్ అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెండవ రోజు ‘ ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం’ అనే ప్రోగ్రామ్‌లో సీఐ మాట్లాడుతూ ఏ పనిలోనైనా ఒత్తిడులు సహజమని ఒత్తిడిని సైతం లెక్క చేయకుండా సంస్థ అభివృద్ధికి ఏకాగ్రతతో పనిచేస్తే మంచి ఫలితాలుంటాయని , ముఖ్యంగా డ్రైవర్ సోదరులు రహదారి భద్రత విషయంలో ఏకాగ్రతతో వాహనం నడిపి సురక్ష ప్రయాణానికి కారకులు కావాలన్నారు. ప్రయాణికులతో మమేకమై ఉన్న సంస్థలో

పని చేసే ఉద్యోగి ఓర్పుగా విధులు నిర్వహిస్తే సంస్థ అభివృద్ధికి కృషి చేసినవారవుతారని అన్నారు.

## ఆధ్యాత్మికత ఆత్మశాంతినిస్తుంది

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*





ఆధ్యాత్మికత ఆత్మశాంతిని, సంతృప్తిని ఇస్తుందని, సత్యసేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ అన్నారు. ప్రసన్న గణపతి (మనగుడి) క్షేత్రంలో ఆరవ రోజు ఆధ్యాత్మికత కార్యక్రమంలో ప్రవచనం చేశారు. భారత దేశ ఆధ్యాత్మిక సంపద వెలకట్టలేనిదని, ఆధ్యాత్మికత విప్లవానికి నాంది అయిన భారతదేశంలో యువతను అటుగా మల్లిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని సుధాకర్ అన్నారు. ఈ దేశంలో పెద్ద సంఖ్యలో యువతలో ఐక్యతను పెంచే శక్తి గణేష్ ఉత్సవాలకే ఉందని అన్నారు. విద్యార్థులలో విలువలు పెరగాలంటే వారిని సామాజిక, ఆధ్యాత్మిక సేవలలో భాగస్వామ్యులను చేయాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సుధాకర్ సూచించారు. ధర్మాన్ని ఆచరిస్తే అదే మనల్ని కాపాడుతుందని సత్తుపల్లి ప్రసన్న గణపతి క్షేత్రంలో యువత పెద్ద సంఖ్యలో ఎక్కడాలేని విధంగా గణపతి మాలాధరణ చేసి నవరాత్రి, దసరా ఉత్సవాలలో భాగంగా సేవలందించడం సుధాకర్ అన్నారు. ఈ సంస్కృతి అన్ని ప్రాంతాలకు విస్తరించాలని సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్ సూచించారు. సుధాకర్‌ని ప్రసన్నగణపతి ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, ఉత్సవ కమిటీ బాధ్యులు కూసంపూడి శ్రీనివాసరావు (శిరి జ్యుయలరీ)కమిటీ ఆర్గనైజర్ పసుపులేటి నాగేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, సత్యసాయి సేవా సమితి కమిటీ సత్తుపల్లి బాధ్యులు గాదె సత్యం తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన స్వామివారి కి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వాణి విద్యాలయం విద్యార్థులచే జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ వంశీ, డాన్స్ మాస్టర్ మణిలను ఉత్సవ కమిటీ సత్కరించింది. గణనాథుడిని వందల సంఖ్యలో భక్తులు దర్శించుకోగా, భక్తులకు ఉత్సవ కమిటీ నిత్య అన్నదాన, తీర్థ ప్రసాదాలను అందించింది.

## మానవత్వం చాటుకున్న ఎస్సై తోట

*ముదిగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*

మండలంలోని గోకినేపల్లి సాగర కాల్వ దగ్గరలో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై గోకినేపల్లి వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవ శాత్తు ట్రాక్టర్ బైక్ డీకొని బైక్‌పై వస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా అటువైపు వస్తున్న ఎస్సై తోట నాగరాజు క్షతగాత్రులను తమ వాహనంలో ఎక్కించి ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న ఎస్సై తోట నాగరాజు పలువురు అభినందించారు.




## బిజెపిని ఓడించటమే సిపిఎం లక్ష్యం

*తల్లాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



సిపిఎం మండల కమిటి సమావేశం తల్లాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో కల్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సబ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రదాని మోడీ,హోం మంత్రి అమిత్‌షా దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల ఐక్యతను చీల్చి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని దేశవ్యాప్తంగా ఒంటరి చేసి ఓడించటం కోసం తెలంగాణలో మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఎం పార్టీ తెరాసకు మద్దతు తెలిపిందన్నారు ఈనెల 10నుండి చాకలి ఐలమ్మ వర్ధంతి నుంఇ 17వరకు తెలంగాణ విలీన దినోత్సవ వారోత్సవాలు జరపాలన్నారు నవంబర్ 4,5,6 తేదీలలో వ్యకాస రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో జరుగుతాయని ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతారని చెప్పారు 6న జరిగే బహిరంగ సభలో వ్యవసాయ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహనరావు, గుంటుపల్లి వెంకటయ్య, సేలం పకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, పులి కృష్ణయ్య, నన్నే సాహెబ్ పాల్గొన్నారు.

## రూ. 70లక్షల క్రాప్‌లోన్ల పంపిణీ



*తల్లాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

గంగిదేవిపాడు సొసైటీలో మంగళవారం డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సొసైటీ క్రాప్‌లోన్స్ లబ్దిదారులు 140 మంది రూ. 70లక్షల చెక్కులను ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ్య అందజేసారు. తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష పూరితంగా రైతుల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించాలని చూస్తుందని చెప్పారు. కెసిఆర్ పట్టుబట్టి రైతుల పక్షనా నిలబడి మీటర్లు పెట్టకుండా చూస్తే చేసేది లేక కేంద్రం వెనక్కి తగ్గిందన్నారు తెలంగాణలోరైతులకు అమలు అవుతున్న పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని మోడిపై ఇతర రాష్ట్రాల రైతులు కూడా వత్తిడి తేవటంతో బిజెపి కక్ష పూరితంగా వ్యవహరించాలని చూస్తున్నదని చెప్పారు. బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విదానాలను ఎండగట్టడంలో రైతుల హక్కుల కాపాడుకోవడంలో రైతులు సంఘటితంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, సర్పంచ్ తూము శ్రీను, తూము వీరభద్రరావు, కాపా వెంకట కృష్ణారావు, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, కేతినేని చలపతి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మువ్వా మురళీధర్‌రావు,నాయుడు శ్రీను,శెట్టిపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## తెరాసలో చేరిన పది కుటుంబాలు

*తల్లాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



గంగిదేవిపాడులో జరిగిన కార్యక్రమంలో మిట్టపల్లి, నారాయ బంజర పలు గ్రామాలకు చెందిన 10 కుటుంబాలు ఆయా నాయకులు కార్యకర్తలు ఎంఎల్‌ఏ స ండ్ర వెంకటవీరయ్య సమక్షంలో తెరాస పార్టీలో చేరారు ,వారికి పార్టీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. ప్రతిపక్షాలు సైతం అభినందించే స్థితిలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అందుకే అనేక పార్టీల్లో ఉన్న ప్రజలు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెరాసలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల అద్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్ పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కానీ సమావేశాలు దేనికి

## -ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు-ప్రజాప్రతినిధులు బొందయ్య, పుల్లయ్య ధ్వజం




__నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:__ సమస్యలు పరిష్కారం కానీ సమావేశాలు ఎందుకని, ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య అధికారుల పై తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వరుసగా మూడు జనరల్‌బాడీ సమావేశాలకు హాజరుకానీ ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగిస్తారనే భయంతోనే సమావేశాలకు హాజరౌతున్నారని చెప్పారు. మంగళవార్లం మండల పరిషత్ సర వ్యసభ్య సమావేశంలో పైవిధంగా వాఖ్యానాలు చేసారు. బొడ్డు బొందయ్య మాట్లాడుతూ కల్లుగీత వృత్తి మీదనే ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు అన్యాయం చేయవద్దని, కల్లుగీత వృత్తిదారులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. మిషన్ భగీరధ పనులను, రిపేర్లను అధికారులు పూర్తి చేయటం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేసి అందుకు తగినట్లుగా డాక్టర్‌లను, సిబ్బందిని, వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు కేవలం హామీలకే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని అన్నారు. రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీల తీర్మానాలు లేకుండానే పంచాయతీ కార్యదర్శి ఇళ్ళ నిర్మాణాలకు పర్మీషన్‌లు ఇవ్వటమే కాక, ప్రభుత్వ స్దలాలను ఆక్రమించుకుని ఇళ్ళు నిర్మిం చు కునే వారికి కూడా కార్యదర్శి ఇళ్ళ నిర్మా ణాలకు పర్మీషన్‌లు ఇస్తున్నారని ఆరోపించారు. ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో డెంగ్యూ వ్యాధి ప్రభలకుండా సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని చెప్పారు. పారిశుద్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుని వారానికి రెండు రోజుల పాటు డ్రైడేగా పాటించాలని , కరోనా కట్టడి కోసం ప్రజలను బూస్టర్ డోస్ వేసుకోమని చెపే ్పందుకు గ్రామాలలో టాంటాం వేసి ప్రచారం చేయాలని చెప్పారు. మండలంలోని 25 గ్రామాలలో తెలంగాణ క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి జిల్లాలోనే ప్రధమ స్దానంలో ఉన్నామని చెప్పారు. ఎంపిపి వజ్జా రమ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపివో శివ, మండల ఏవో ఎస్‌వికే నారాయణరావు, ఎంఇవో బి.రాములు, మండల పశువైద్యాధికారి డాక్టర్ సంజయరెడ్డి, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఐకేపి ఏపిఎం కే.అశోకరాణి, పిఆర్‌జేఈ శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో ఏఇ బాలాజీ, పిహెచ్‌ఎన్ చావాదుర్గ, కొత్తకొత్తూరు సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఆచార్లగూడెం సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, ఆరెగూడెం సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, బుద్దారం సర్పంచ్ సామినేని శిరీష, చెరువుమాధారం సర్పంచ్ ఈవూరి సుజాత, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, బోదలుబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, గువ్వలగూడెం ఎంపిటిసి మెంబర్ వంగూరి ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళ ఆదేశాలతో రోడ్డు మరమ్మత్తులు

## వార్త కథనానికి స్పందన....



__తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :__ వార్త కథనానికి స్పందన..... మండల పరిధిలోని బచ్చోడు నుండి హస్నాబాద్ వెళ్ళే బీటీ రోడ్డుఅద్వానంగా ఉంది. అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవట్లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇటీవల వార్త పేపర్‌లో ప్రచురించిన వార్తకు పాలేరు ఎమ్మెల్యే కన్నా ఉపేందర్ రెడ్డి స్పందించారు. వెంటనే ఆయన సంబంధిత అధికారులకు ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు వెంటనే మండల పరిధిలో ఉన్న రోడ్లపై గుంతలకు మరమ్మత్తులు చేపట్టారు. శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి నియోజకవర్గంలో ఏ గ్రామంలో అయినా సమస్యలు ఉంటే వెంటనే ఆయన స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గతంలో పాలేరులో ప్రాతినిధనయం వహించిన ఎమ్మెల్యేలు సామాన్య ప్రజలకు ఎంతగానో దూరంగా ఉండేవారు. నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు సామాన్య ప్రజల అవసరాలు తీర్చటంలో విఫలమయ్యారు. కానీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సామాన్య ప్రజల సమస్యలపై ఫోన్లో వివరించిన సమస్యపై అధికారులకు ఫోన్ చేసిసమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు చేరువయ్యారు. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలలో దేవాలయాలకు దేవత విగ్రహాలకు రూ. లక్షలు విరాళం అందించిన ఘనత ఆయనకే ఉంది. అంతే కాకుండా నియోజకవర్గంలో గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు త సొంత నిధులతో కుటుంబానికి రూ. 10వేలు ఇచ్చి కుటుంబాలను ఆదుకుంటున్నారు. ఇటీవల వార్త పేర్‌లో బచ్చోడు హస్నాబాద్ మధ్య బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారని.... వచ్చిన కథనానికి ఆయన స్పందించగా అధికారులు వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ఎంతో అభినందించారు. ఇలాంటి ఎమ్మెల్యేని మళ్ళీ కావాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా ఇందిరాజ్యోతి



__ముదిగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :__ ముదిగొండ మండల నూతన విద్యా శాఖాధికారిగా ఇందిరా జ్యోతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కలుషిత ఆహారానికి బాధ్యత ప్రభుత్వానిదే

__తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :__ వరంగల్ జిల్లా వర్దన్నపేట గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 40మంది విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారని, దీనికి బాధ్యత ప్రభుత్వం వహించి విద్యా శాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జీ మట్టే ఉపేందర్ డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా వైదొలగిన నాటినుండి ప్రభుత్వం పేద పిల్లలు చదువుకునే గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రికి పేద విద్యార్థులు చదువు పట్ల ఎంత నిర్లక్ష్యం ఉందో అర్దం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బీఎస్సీ పార్టీ అధికారంలోకి రావాలని, దీనికి బహుజనులు అంతా ఏకమై పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ మండల కన్వీనర్ పొలెపొంగు మల్సూర్, సీనియర్ నాయకులు కొమ్ము పూలే, సుబ్లేడు సెక్టార్ కార్యదర్శి శ్రీకాంత్,మండల నాయకులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా రాజశేఖర్



__తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :__ కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటూ ఆపదలో ఉన్న వారికి సహాకారం అందిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. మొదటి నుండే పేద ప్రజల ఆపదలో ఉన్న వారన్న చలించిపోయే గుణవంతుడు రాజశేఖర్ మంగళవారం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గట్టికుంట్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించినా విషయం తెలుసుకొని వారి కుటుంబానికి బియ్యం సహాయంగా అందించి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. మీకు కాంగ్రెస్ పార్టీ, నేను అండగాఉంటానని భరోసా ఇచ్చి ధైర్యం కల్పించారు. ఆయన వెంట బాజా సత్యనారాయణ, జి మోహన్, పిడమర్తి రాజేష్, బత్తుల రమేష్, నాగుల్‌మీరా, మోహన్, వీరన్న, శరత్,మదర్,కరీం,రమేష్, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా ‘సత్తులాల్’

__కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:__ గుండాల మండల టీఎస్‌టీటీఎఫ్ అధ్యక్షుడు భూక్యా సత్తులాల్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంశాఖా మంత్రి మహ్మద్ ఆలీ, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విద్యాశాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్, రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యాంలాల్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, స్నేహితులు, బందుమిత్రులు పాల్గొన్నారు.




## అన్నదానం మహాదానం: మాజీ మంత్రి తుమ్మల



__నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:__ దానాలలో కెల్ల అన్నదానం మహాదానం అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఇక్కడ ఎస్సీ బిసి కాలనీ రోడ్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో టిఆర్ఎస్ నాయకుడు మైసా శంకర్ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తుమ్మల నాగేశ్వరరావును మైసా శంకర్, దుర్గ దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్బంగా ఎటువంటి అవాంతరాలు, ఆటంకాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు చూసు కోవాలని చెప్పారు. గువ్వలగూడెం గ్రామం నందు టిఆర్ఎస్ నాయకుడు లిక్కి వీరబాబు కుమారుడు వివాహం జరగడంతో నూతన వధూవరులను తుమ్మల ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవికుమార్, మండల టిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్ గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాల శ్రీనివాసరావు, గుడిమళ్ళ మధు, కాసాని నాగేశ్వరరావు, కడియాల నరేష్, మైసా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్‌లు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి



__నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:__ ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పని సరిగా ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలని నియోజకవర్గం ఎలక్ట్రోరల్ అధికారి ధశరధ్ వెల్లడించారు. మంగళవార రైతువేదిక నందు బూత్ లెవల్ అధికారులకు (బిఎల్‌వో) విధులు, భాద్యతల పై శిక్షణా కార్యమ్రంను నిర్వహించారు. ఈ సమావేశంలో దశరధ్ మాట్లాడుతూ ఓటు హక్కు పొందేందుకు 01-01-2023 నాటికి 18 ఏళ్ళు నిండిని ప్రతి ఒక్కరు ధరాఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ ఓటర్‌ల నమోదు కోసం మండలంలో 44మందిని అంగన్‌వాడీ టీచర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు చెప్పారు. ఓటర్ ఐడికి ఆధార్ లింక్ చేసేందుకు ప్రతి ఓటర్ ఫారం 6బి ద్వారా పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జా రమ్య, తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ తాళ్ళూరి సుమ, ఏపివో ఆర్.సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు, ఆధార్ అనుసందానం కావాలి



__ముదిగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :__ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటరు తమ ఓటరు ఐడి నెంబర్‌తో ఆదార్ నెంబర్‌ను అనుసందానం చేసుకోవాలని ముదిగొండ ఖమ్మం రూరల్ తహశీల్దార్‌లు జి శిరీష సుమలు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బీఎల్వీలు, అధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకై బీఎలీవోలను సంప్రదించాలన్నారు. ప్రతి ఒక్కరు నియోజకవర్గంలో 10రోజులలో ఓటరుకు ఆదార్ కార్డు నమోదు చేసి పూర్తి చేయాలని సూచించారు. మాదాపురం 1వ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. వెయ్యికి పైన ఆన్‌లైన్ చేసిన బిఎల్‌వోను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, ఆర్ఐ వహీద, ఉష, పంచాయితీ కార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఆసరాలో అన్ని అవకతవకలే

**- అర్హులకు అందని ఆసరా..**

**అనర్హులకు అందిన వైనం**

**- సెక్రటరీ సాక్షిగా సగానికి పైగా**

**అనర్హులే ఉన్నట్లు వెల్లడి**

<u>*చంద్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*</u>

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆసరా పెన్షన్లు అర్హులకు అందకుండా అనర్హులకు అందినట్లు సాక్షాత్తూ గ్రామ పంచాయతీ సెక్రటరీ తెలపడంతో గ్రామంలో దుమారం లేచింది. గ్రామంలో అర్హులు ఎందరు ఉన్నారు అని ఆరా తీయడానికి వెళ్లిన 'వార్తా' రిపోర్టర్‌కు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో మంగళవారం సర్పంచ్, గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులలో అవకతవకలు జరిగాయి అన్నారు. అసలు అర్హులను వదిలి అనర్హులకు రావడంతో అర్హులైన లబ్దిదారులు సెక్రటరీ వద్ద ప్రాధేయ పడుతున్నారు. చేసేదేమీ లేక మీకు మరలా పెన్షన్ వచ్చే విధంగా చూస్తాం... అందుకు కావాల్సిన మీ దగ్గర ఉన్న ఆధారాలను ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలోని మొత్తం 84 మందికి ఆసరా పెన్షన్ మంజూరైనట్లు సమాచారం. అందులోనే 8 మంది డేటా ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో మరో నలుగురు



మృతి చెందినట్లు సమాచారం. వాస్తవారినిక ఎనిమిది మంది వందకు వందశాతం అర్హుల పేరేఌ్ల తొలగించడం చాలా బాధాకరమని అనర్హులందరూ ఆసరా పెన్షన్ రావడం అసలు అర్హులైన వారికి రాకపోవడంపై ఆరా తీయగా గ్రామాల్లోని కొంతమంది నాయకులతో పక్క రాష్ట్రమైన ఆంధ్రాలోని తిరువూరులో మీసేవ కేంద్రం వద్ద ఆధార్ కార్డులు పుట్టిన తేదీలు మార్చి తప్పుడు పత్రాలతో మీ సేవలో ఆన్‌లైనర్ చేసి ఆసరా పెన్షనర్ పొందినారంటూ గ్రామ సెక్రటరీ తెలిపారు. గ్రామంలో 57 సంవత్సరాలు నిండిన వారి జాబితాను మొత్తం మీ సేవలోనే ఆన్‌లైన్ చేసిన అందరికీ ఆసరా పెన్షన్ వచ్చాయని, మిగిలిన ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు కోటాలో ఆన్‌లైన్ చేసిన వారికి మాత్రం రాకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామంలో మంజూరైన జాబితాలో సగానికి పైగా అనర్హులుగా ఆసరా కార్డులు తీసుకున్నట్లు పంపిణీ సమయంలో గుర్తించినట్లు స్వయంగా సెక్రటరీ తెలిపారు. అసలు 57 సంవత్సరాలు నిండిన వాళ్ల అన్‌లైన్ చేసిన పత్రాలు పరిశీలించకుడానే ఆన్‌లైన్ చేయడంతో వారందరూ ఆసరా పెన్షన్ మంజురైందని తెలస్తుంది. గత రెండు రోజుల క్రితం సాక్షాత్తు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసిన కార్డు వితంతు బాదావత్ సాల్కి పేరు లిస్టులో తొలగించడం చర్చనీయాంశంగా మారింది. అసలు అర్హులను వదిలి అనర్హులకు ఆసరా అందినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు స్పందించికపోతే ఒక్క రావికంపాడులోనే దాదాపు 70 మంది నుంచి 80 వేలు ప్రభుత్వ నగదు దుర్వినియోగం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక 14 పంచాయతీల్లో చూస్తే ఎంత ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అవుతుందో అర్థం చేసుకోవాలి. గతంలో రావికంపాడు గ్రామంలో కొందరు నాయకులు 5 వేల నుంచి పది వేల వరకు తీసుకొని తిరువూరులో ఆధార్



అర్హులైన లబ్దిదారులు పేర్లు రాలేదని ఆధార్ కార్డులను చూపుతున్న దృశ్యం

కార్డులు మారుస్తున్నట్లు వార్తా పత్రికలో శీర్షిక వెలుడినంది. వార్తా పత్రిక రాసినట్లుగానే 57 సంవత్సరాలు నిండి ఆసరా కోసం ఆన్‌లైన్ చేసుకొని కార్డులు అందరికీ రావడం చూస్తే మంగళవారం ఆసరా కార్డులు అందజేసిన సమయంలో సెక్రటరీ సభావేదికగా పక్క రాష్ట్రంలో తిరువూరులో ఆధార్ కార్డు మార్చుకొని ఆన్‌లైన్ చేయించుకున్న వారందపూ ఆసరాకు అందినట్లు తెలపడం చూస్తే వార్తా పత్రికలో గతంలో రాసింది వందకు వందశాతం నిజమని మండల ప్రజలు గుర్తించాలి. ఉన్నత అధికారులు స్పందించి అనర్హుల జాబితాను తయారు చేసి వారి పేర్లను తొలగించి అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు.

**- తిరువూరు వెళ్లి ఆధార్ కార్డులు మారుస్తున్నారు : పంచాయతీ సెక్రటరీ**



రావికంపాడు గ్రామంలో మంజూరైన ఆసరా పెన్షనర్లలో అవకత వకలు జరిగినట్లు ఆయన తెలిపారు. 57 సంవత్స రాలు నిండిన వారిలో కొందరు ఆధార్ కార్డులో తమ పుట్టినరోజు సంవత్సరమును పక్క రాష్ట్రమైన తిరువూరులో మీ సేపవలో మార్చి ఆన్‌లైన్ చేసిన వారిలో సగానికి సగం పైగా తప్పుడు పత్రాలు పెట్టి ఆన్‌లైన్ చేసి ఆసరా పెన్షన్ పొందినట్లు తెలుస్తుందని ఆయన తెలిపారు. అసలైన లబ్దిదారులు రాక ఆవేదనకు గురవుతున్నారి అన్నారు. ఉన్నతాధికారులు గ్రామాల్లో సర్వే చేస్తే చాలా మంది అనర్హులుగా గుర్తించవచ్చని ఆయన తెలిపారు.

# మావోయిస్టుల కోసం విస్తృత కూంబింగ్

**-అమాయక ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తున్న మావోయిస్టులు**

**-మావోలే లక్ష్యంగా అడువుల జల్లెడ**

**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**

<u>*చర్ల, ప్రభాతవార్త*</u>

ఆదివాసీ గ్రామాలలో నివసించే వారిని మావోయిస్టులు నయనో బయనో లొంగదీసుకుని వాడుకుంటున్నారని, మావోయిస్టులే లక్ష్యంగా భద్రత బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయని ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. మంగళవారం పత్రికలకు ఈ మేరకు ఒక



ప్రకటన విడుదల చేశారు. మావోయిస్టులు తమ ఉనికిని కోల్పోతున్నామనే నిరాశ, నిస్పృహల మధ్య హింసాత్మక చర్యలకు పాల్పడుతున్న సమయంలో పోలీసులు అప్రమత్తం అయ్యారని అన్నారు. అందులో భాగంగా చర్ల, దుమ్ముగూడెం అటవీ ప్రాంతాల్లో విస్తృత కూంబింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. చర్ల మండలంలోని కుర్నపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ ఇర్పా రాముడును మావోయిస్టులు హత్యచేయడం దారుణమని అన్నారు. మావోయిస్టులు చర్యలకు ధీటుగా చర్ల, దుమ్ముగూడెం సీ.ఐలు అశోక్, దోమల రమేష్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజువర్మ, వెంకటప్పయ్య, సిఆర్‌పీఎఫ్ బృందాలుచే విస్తృత కూంబింగ్ వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తున్నక్రమంలో ఈ ప్రాంతం నుండి మావోయిస్టులు ఈ ప్రాంతం నుండి తరలిపోయి ఛత్తీస్‌ఘడ్‌లో తలదాచుకుంటున్నారని అన్నారు. ఉనికికోల్పోతున్న మావోయిస్టులు తెలంగాణలోకి అడప దడప వచ్చి ఇలాంటి దుష్చర్యలకు పాల్పడుతున్నారని, అమాయక ఆదివాసీలను వారి పనుల కోసం వినియోగించుకుంటూ అవసరం తీరాక వారికి మట్టుపెట్టేందుకు కూడా మావోయిస్టులు వెనకాడడం లేదని ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు.

# జగన్నాథపురం హైస్కూల్‌ను సందర్శించిన జిల్లాకలెక్టర్

**- పదవ తరగతి విద్యార్థులతో అరగంటసేపు ముఖాముఖి**

<u>*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని జగన్నాథపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, ఆరు, పదో తరగతి విద్యార్థులతో అరగంట సేపు ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు ఇంగ్లీష్ పై ఉన్న పట్టును ప్రతీ విద్యార్థిని చదివించి మరీ తెలుసుకున్నారు. విద్యార్థులంతా ఇంగ్లీష్ పరిజ్ఞానంతో బాగా ముందున్నారని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆయన ఎంతో ప్రోత్సాహం కల్పించారు. ఇంకా బాగా చదువుకొని వందశాతం ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని, ఈరోజు పెడుతున్న కూరలు, బియ్యం అన్ని కూడా చూసి ఆయన సంతృప్తి చెందారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు బిల్లులు రావడం లేదని ఆయన దృష్టికి తేగా ఈ పది రోజుల్లో మొత్తం బిల్లులు వస్తాయని డీఈవో సోమశేఖరశర్మ చెప్పారు., పాఠశాల ముగిసిన తర్వాత సెలవు దినాల్లో కొందరు ఆకతాయిలు పాఠశాలలోకి చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకుపోయారు. అనేకమార్లు దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఉపాధ్యాయులు చెప్పారు. పాల్వంచ సీఐతో మాట్లాడతానని ఆయన అన్నారు. వెంటనే పంచాయతీ నిధులతో నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ అనీతను ఆదేశించారు. ఆయన వెంట డీఈవో సోమశేఖరశర్మ, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, తహసీల్దార్ రంగాప్రసాద్, ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచ్ అనీత, ఉప సర్పంచ్ వీరభద్రం, పాఠశాల హెచ్ఎం ప్రకాష్‌రావులు పాల్గొన్నారు.

# విజయ పాల ధరలు పెంపునకు ప్రభుత్వ అనుమతి

**కరపత్రాన్ని విడుదల చేసిన కలెక్టర్**

<u>*ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 6*</u>

విజయ డైరీ ద్వారా రైతుల నుండి పాల సేకరణ ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. విజయ డైరీ పాల సేకరణ ధర పెంపుపై రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో పాడి రైతుల విజ్ఞప్తి మేరకు గేదెపాలు లీటరు ధర రూ.69 నుండి రూ.73 రూపాయలు, ఆవుపాల ధర రూ.33.75 నుంచి రూ.38.75 రూపాయలకు పెరిగాయని తెలిపారు. కావున పాడి రైతులు ప్రభుత్వ డైయిరీకి పాలు పోసి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. పాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రాయితీపై గేదెలు, ఉచితంగా ఔషధాలు, పశుగ్రాసం విత్తనాలు, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, విజయ డెయిరీ ఉపసంచాలకులు డా.వి.సత్యనారాయణ, జూనియర్ మేనేజర్ పి.అశోక్‌కుమార్ ఫీల్డ్ సూపర్‌వైజర్ ఎస్.కె.అబ్దుల్‌ఘని పాల్గొన్నారు.

# 17న బ్యాంకర్స్‌తో మెగా లోక్‌అదాలత్

**జిల్లా జడ్జి డా.టి.శ్రీనివాసరావు**

<u>*ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 6*</u>

బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన వివాదాలు పరిష్కరించేందుకు ఈనెల 17న మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి డా.టి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా లోక్‌అదాలత్‌లో వివిధ రకాల బ్యాంక్‌లు వివాదాలు పరిష్కరించు కొనేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. మొత్తం 2231 ప్రీలిటిగేషన్ కేసులు ఉన్నాయన్నారు. వీటితో పాటు మరో 200 పెండింగ్ కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. మెగాలోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు మంచి ఉపయోగం ఉంటుందని, బ్యాంక్‌లు ఈ సందర్భంగా మూల ధనంలోనే తగ్గింపు ఇచ్చి వివాదాలను పరిష్కరించుకునేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. వన్ టైం సెటిల్‌మెంట్ చేసుకోదలుచుకున్న కక్షిదారులకు మరిన్ని ప్రయోజనాలు ఒనగూరే అవకాశాలున్నాయన్నారు. ఈ మెగా లోక్ అదాలత్‌లో జిల్లాకోర్టుతో పాటు ఏడీజే, సబ్‌కోర్టులు కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు పాల్గొని వివాదాలను పరిష్కరించేందుకు పనిచేస్తాయని ఆయన తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా పాల్గొన్నారు.